## కడప మేయర్ సురేష్ బాబు పదవి నుంచి తొలగింపు

**జీవో, గెజిట్ నోటిఫికేషన్ జారీ**

**రాజంపేట, సెప్టెంబర్23 ప్రభాతవార్త**



కడప మేయర్ కే సురేష్ బాబులు మేయర్ పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం జీవో ఆర్టీ నెంబర్ 1016 జారీ అయింది. అంతే కాకుండా సురేష్ బాబును పదవి నుంచి తొలగిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ కూడా ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కడప కార్పొరేషన్ మేయర్ గా ఉంటూ కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరేలా సొంత నిర్మాణ సంస్థ ద్వారా కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టడం నిబంధనలకు విరుద్ధం. నిధుల దుర్వినియోగానికి కూడా పాల్పడినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. దీనిపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విచారణ కూడా జరిగింది. దీనిపై మేయ రు పదవి నుంచి తొలగించడం పై సురేష్ బాబు స్టే కూడా తెచ్చుకున్నారు. సురేష్ బాబును విచారణకు కూడా ప్రభుత్వం పిలిచింది. అయితే విచారణలో సురేష్ బాబు ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేకపోవడం, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ నివేదిక పక్కాగా ఉండడంతో పదవి నుంచి తొలగిస్తూ జిఓ జారీ అయింది.


ప్రభాతవార్త

# కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 24 సెప్టెంబర్ 2025


### శాసనసభలో స్వర్గీయ

## పాలకొండ్రాయిడికి ఘన నివాళులు

**రాయచోటి సెప్టెంబర్ 23 ప్రభాత వార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ లో టిడిపి సినియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే ఎంపీ స్వర్గీయ సుగవాసి పాలకొండ్రాయుడికి ఆయన రాజకీయ ప్రస్థానం ప్రజలకు చేసిన సేవలు గుర్తించి ఆయనకి మంగళవారం రాష్ట్ర శాసనసభలో రెండు నిమిషాలు సభ మొత్తం నిలబడి మౌనం పాటించి ఘన నివాళులర్పించారు నివాళులర్పించిన సందర్భంగా స్వర్గీయ పాలకొండ రాయుడు కుమారుడు టిడిపి సీనియర్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి రాష్ట్ర మంత్రులకు శాసనసభ్యులకు ఆయన కృతజ్ఞతలుతెలియజేశారు

# స్థానిక ప్రణాళికను జాతీయ స్థాయిలో అనుసంధానం

**రాజంపేట, సెప్టెంబర్23 ప్రభాతవార్త**

స్థానిక పంచాయతీరాజ్ వ్యవస్థలను జాతీయ స్థాయిలోని సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో అనుసంధానం చేయడం ద్వారా నిర్మాణాత్మక అభివృద్ధి సాధించాలని ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. అందుకు డేటా ఆధారిత పరిపాలన చేపట్టడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని అందుకు అధికారులు సమాయత్తం కావాలని సూచించారు. మంగళవారంజిల్లా కలెక్టరు కార్యలయములోని పిజిఆర్ఎస్ హాల్ లో పంచాయతీ పురోగతి సూచిక 2.0 మీద జిల్లాలోని అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, డివిజనల్ డెవలప్ మెంట్ అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఒకరోజు వర్క్ షాప్ షాప్పు అధికారులను ఉద్దేశించి జెసి మాట్లాడారు. 2030నాటికి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనను స్థానిక స్థాయిలో సాధించడానికి పంచాయతీ రాజ్ సంస్థల సంస్థాగత సామర్థ్యాలను పెంపొందించడానికి పంచాయతీల పనితీరు పర్యవేక్షించడానికి పంచాయతీ రాజ్ మంత్రిత్వశాఖ పంచాయతీ పురోగతి సూచిక పిఏ1.0 పై రూపొందించిన పంచాయతీ పురోగతి సూచికను వివరించారు. ఆ తర్వాత పంచాయతీ పురోగతి సూచిక 2.0 గ్రామ పంచాయతీలకు అభివృద్ధి పురోగతిని అంచనా వేయడానికి అవకాశం ఉంటుందన్నారు. డేటా ఆధారిత పాలనను ప్రోత్సహించడానికి, పనితీరును ప్రోత్సహించడానికి , స్థానిక ప్రణాళికను జాతీయ స్థాయిలో ఉన్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాల తో అనుసంధానం చేయడానికి వ్యూహాత్మక సాధనంగా పనిచేస్తుందని వివరించారు. నిర్మాణాత్మక సంస్థాగత యంత్రాంగం ద్వారా వివిధ వనరులను, భాగస్వాములను ఏకీకృతం చేయడం ద్వారా స్థానిక డేటా పాయింట్ల నుండి స్థానిక లక్ష్యాలను నిర్ణయించడానికి , థీమాటిక్ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను రూపొందించడానికి దోహదపడుతుందన్నారు. పురోగతి సూచిక 2.0 బేస్ లైన్ డేటాను




అందిస్తుందని దీనిపై పంచాయతీరాజ్ వ్యవస్థలోని అధికారులందరికీ అవగాహన ఎంతో అవసరం అన్నారు. ఈ డేటాను అవగాహన చేసుకుంటే పంచాయతీరాజ్ స్థానిక వ్యవస్థలు ఎంతో అభివృద్ధి చెందుతాయన్నారు. అందుకు వర్క్ షాప్ లో అవగాహన చేసుకోవడం ద్వారా నిర్మాణాత్మకంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలకు అనుగుణంగా పంచాయతీ అధికారులు పనిచేయాలని ఆదేశించారు.

## అంబ పరమేశ్వరి... అఖిలాండేశ్వరి...

**రాజంపేట, సెప్టెంబర్23 ప్రభాతవార్త**





అంబ పరమేశ్వరి ,అఖిలాండేశ్వరి, ఆది పరాశక్తి పాలయమాం అంటూ భక్తులు రెండో రోజు మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు. శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా స్థానిక అమ్మవారి శాలలో వాసవి మాత బిల్వ వృక్ష నివాసిని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే వీరచౌడేశ్వరి ఆలయంలో కామాక్షి దేవిగా చౌడేశ్వరి మాత భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఉభయ దారుల మధ్య అమ్మవారులకు పంచామృతాభిషేకాలను నిర్వహించారు.

## కడప నగర పరిశుభ్రత ముఖ్యం..

**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**



ప్రతిరోజు కడప నగరంలో గృహాల నుంచి సేకరించిన చెత్తను, వీధులలోని చెత్త కుప్పలతో పాటుగా, కాలువలలో రోజు తీసిన పూడిక ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్ కు తరలించాలని పరిశుద్ధ అధికారులకను కడప కార్పొరేషన్ కమిషనర్ ఎన్.మనోజ్ రెడ్డి ఆదేశించారు. కడప నగరపాలక సంస్థ కమీషనర్ ఎన్. మనోజ్ రెడ్డి మంగళవారం కడప నగరంలో మార్నింగ్ విజిట్ లో భాగంగా నార్త్ జోన్, సౌత్ జోన్ లో పర్యటించారు. 39వ డివిజన్ అక్కయ్యపల్లి ఒకటవ సచివాలయ పరిధిలో పర్యటించారు. పాడైన డ్రైనేజీ కలవాలని త్వరగా మరమ్మతులు చేయించాలని సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించారు. 32 వ డివిజన్ లోని అమ్మవారిశాల వీధిని సందర్శించారు. దసరా నవరాత్రి ఉత్సవాలు అయిపోయేంతవరకు అమ్మవారి గుడి చుట్టూ పరిసర ప్రాంతాలన్నీ శుభ్రంగా ఉంచాలని శానిటరీ ఇన్ స్పెక్టర్ ను ఆదేశించారు. అక్కడినుంచి నేరుగా సంధ్యా సర్కిల్లో ఉన్న అన్న క్యాంటీన్ సందర్శించి పరిశీలించారు. నాణ్యమైన భోజనము అందించాలన్నారు.

## బేకరి దారులు నాణ్యత పాటించకపోతే కఠిన చర్యలు

**పులివెందుల, సెప్టెంబరు 23, ప్రభాత వార్త:**




మీడియాతో మాట్లాడుతున్న ఫుడ్ ఇన్స్పెక్టర్ హరిత

బేకరీదారులు నాణ్యత పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని, చెడిపోయిన పదార్థాలు అమ్మితే బేకరీ యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ హరిత అన్నారు. పట్టణంలోని బెస్ట్ బేకరీ యాజమాన్యం చెడిపోయిన కేకులు అమ్ముతున్నారని ఆరోపణలు రావడంతో మంగళవారం ఫుడ్ ఇన్స్పెక్టర్ హరిత, మున్సిపల్ కమిషనర్ రాముడు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేకరీ లో ఉన్న అన్ని పదార్థాలను టెస్టింగ్ కోసం ల్యాబ్ కు పంపడం జరిగిందని, ల్యాబ్ నుండి వచ్చిన రిపోర్ట్ ఆధారంగా బేకరీ పై చర్యలు తీసుకుంటామన్నారు. లైసెన్సులు లేకుండా బేకరీలు నడిపితే చర్యలు తప్పమన్నారు. లైసెన్సు లేకుండా ఎవరైనా బేకరీలు నడుపుతుంటే వెంటనే లైసెన్స్ తీసుకోవాలన్నారు. సిబ్బంది కొరత కారణంగా పూర్తిస్థాయిలో పరిశీలన సాధ్యమవడం లేదని తెలిపారు. బేకరీ యజమానులు పరిశుద్ధ పాటించి మంచి ఆహారాన్ని ప్రజలకు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ శానిటరీ సెక్రెటరీ నటరాజ్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

### సోషల్ మీడియాలో

## అసభ్యకర వ్యాఖ్యలు, పోస్టులు పెడితే కఠిన చర్యలు

**- మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్**

**కడప క్రైం, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:**

సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే పోస్టులు, అసభ్యకర వ్యాఖ్యలు అసభ్యకర పోస్టులు పెడితే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేసి జైలుకు పంపుతామని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు. మహిళలు, బాలికలు పలువురు అధికారులు, న్యాయవ్యవస్థపై సోషల్ మీడియాలో పలు పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగుతుందని తెలిపారు. పలు ఫిర్యాదులపై జిల్లాలో కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో మహిళలు, బాలికల పట్ల అసభ్యకరమైన రీతిలో పోస్టులు పెట్టినా, కులాల, వర్గాలు, వ్యక్తిగత దూషణలు, రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో సోషల్ మీడియా పోస్టులపై గట్టి నిఘా ఉంచామని వాటిపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేటప్పుడు ఆలోచించి పోస్టు చేయాలని సూచించారు. యువత సోషల్ మీడియాని మంచి కోసమే వినియోగించాలని ఎస్పీ సూచించారు. ఎవరైనా అసభ్యకరమైన రీతిలో, వ్యక్తిగత దూషణలతో లేదా కామెంట్ బాక్స్ లో అనుచిత వ్యాఖ్యలు చేయడం లేదా పోస్టులు పెట్టినట్లు గుర్తిస్తే వెంటనే జిల్లా పోలీసు శాఖ సోషల్ మీడియా ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కడపపోలీస్సోషల్మీడియాఅట్దిరేట్ఆఫ్జీమెయిల్.కాం లేదా వాట్సాప్ నెంబరు 9121100686కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## మండలానికి 15,722 రేషన్ కార్డులు మంజూరు

**దువ్వూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని 37చౌక దుకాణాలకు సంబంధించి 15,722 స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరైనట్లు మండల తాసిల్దార్ సంజీవరెడ్డి తెలిపారు. మంగళవారం ఈ రేషన్ కార్డులకు సంబంధించి లబ్ధిదారులకు అందజేసేందుకు గాను సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు మ్యాపింగ్ ద్వారా పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. స్మార్ట్ కార్డులకు సంబంధించి ఇంతకు మునుపే డీలర్లకు ఈ పాస్ మిషన్లు అందజేశామని అన్నారు. ఈ కార్డు ద్వారానే అక్టోబర్ 1వ తేదీ నుండి రేషన్ పంపిణీ చేస్తారన్నారు. సంబంధిత సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు ఇంటి వద్దకు వెళ్లి ఈ స్మార్ట్ రేషన్ కార్డును అందజేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

## స్వస్థ నారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో రక్తదాన శిబిరం

**మైదుకూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**



మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ జోత్స్నా రెడ్డి ఆధ్వర్యంలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు యాపరాల చిన్న, మోపూరు రమణ లు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ యాపరాల చిన్న రక్తదాన దానం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ మాచనూరు సుబ్బరాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ కార్యక్రమం అనతి కాలంలోనే ప్రజల్లో అత్యంత ఆదరణ పొందింది. దేశంలోని మహిళలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ పథక ముఖ్య ఉద్దేశంగా భావించి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ టిడిపి నాయకులు యాపరాల చిన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం మహిళలకు ఒక వరం లాంటిదని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మహిళలు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించుకుని వ్యాధుల బారిన పడకుండా తమ ఆరోగ్యం కాపాడుకోవాలని ప్రధానమంత్రి మోడీ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ గుడిలో చోరీ

**దువ్వూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులోని గంగమ్మ దేవాలయంలో సోమవారం రాత్రి దొంగతనం జరిగింది. ఈ దొంగతనంలో ఆలయానికి సంబంధించిన బీగాలు పగలగొట్టి, లోనికి వెళ్లి గంగమ్మ తల్లికి చెందిన ముక్కుపుడకను, ఇతర వస్తువులను దొంగలించుకుపోయారు. అలాగే వెండికి సంబంధించిన వడ్డానం ఇతర వస్తువులు ఉండగా వాటిని సమీప పొలాల్లో వదిలేసి వెళ్లిపోయారు. దేవాలయంలో సుమారు 80 వేల రూపాయల మేర చోరీ జరిగి ఉంటుందని భావిస్తున్నారు. ఇక్కడ చోరీ చేసిన తర్వాత ఆలయ సమీపంలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్దకు వెళ్లి అక్కడ కూడా వాకిలి తీసేందుకు ప్రయత్నించగా అక్కడ ఉన్న కాపలాదారుడు గుర్తించి కేకలు వేయగా పారిపోయారు.

## వెల్లటూరులో రైతులకు అవగాహన సదస్సు

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:**



స్పిక్ లిమిటెడ్ మరియు గ్రీన్ స్టార్ లిమిటెడ్ కర్నూలు వారు నిర్వహించిన రైతు అవగాహన సదస్సు మండలంలోని వెల్లటూరులో జరిగింది. ఈ కార్యక్రమానికి కడప ఏడీఏ లక్ష్మీ మాధవి, మండల వ్యవసాయాధికారి సుమంత్రెడ్డి, ఊటుకూరు కేవీకే హార్టికల్చర్ సైంటిస్ట్ మానసతో పాటు కర్నూలు స్పిక్, గ్రీన్స్టార్ ఫర్టిలైజర్స్ రీజనల్ మేనేజర్ వీబీవీ రమణారెడ్డి, డిప్యూటీ మేనేజర్ మార్కెట్ డెవలప్మెంట్ అధికారి నారాయణరెడ్డిలు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. కంపెనీ ఉత్పత్తులు ఉల్లి, పసుపు, అరటి, చీనీ తోటలలో చీడ పురుగుల నియంత్రణ, మొక్క ఎదుగుదలకు కావాల్సిన స్పిక్ మరియు గ్రీన్ స్టార్ సంబంధిత ఎరువుల గురించి వివరించారు. ఏడీఏ కడప మరియు ఏవో ఈ మండలంలోని పంటల గురించి సస్యరక్షణ గురించి, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీల గురించి వివరించారు. మానస హార్టికల్చర్ క్రాప్స్ లో తీసుకోవాల్సిన మెలకువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ రాంబాబు, మార్కెటింగ్ డెవలప్వమెంట్ ఎగ్జిక్యూటీవ్ శివకుమార్, కడప జేఎండీఓ అనిల్, ఆళ్లగడ్డ జేఎండీఓ వినయ్, చెన్నకేశవ స్వామి ఆలయ ధర్మకర్త వెల్లటూరు శ్రీనివాసులురెడ్డి, స్పిక్, గ్రీన్ స్టార్ డీలర్లు న్యూ ఎమ్మెస్ ట్రేడర్స్ శివానందరెడ్డి, ఈశ్వర ట్రేడర్స్ సుబ్బిరెడ్డిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పీఎంస్వానిధిని సద్వినియోగం చేసుకోవాలి

**జమ్మలమడుగు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:**



ప్రధానమంత్రి స్వానిధి పథకం కింద చిరు వ్యాపారులకు మరియు గంప వ్యాపారులకు, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి కేంద్ర ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తోందని ఈ రుణాలను లబ్ధిదారులు తీసుకొని సకాలంలో చెల్లించి అధిక మొత్తంలో రుణాలు పొంది తమ వ్యాపారాలు అభివృద్ధి చేసుకోవాలని జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు పట్టణంలోని తహసీల్దారు కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ కమలాపురం వెంకట రామిరెడ్డి అధ్యక్షతన మెప్మా అధికారుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి అమలవుతున్న పీఎం స్వానిధి పథకం ద్వారా లోక కల్యాణ్ మేళా అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అమలవుతున్న పథకాలు అన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కూటమి ప్రభుత్వం అహర్నిశలు పని చేస్తుందన్నారు. అనంతరం చిరు వ్యాపారులకు బ్యాంకు సిబ్బంది పీఎం స్వానిధి ద్వారా మంజూరైన చెక్కులు, ఐడీ కార్డులు, డిజిటల్ పేమెంట్ స్కానర్లు అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకుల మేనేజర్లు, మెప్మా కోఆర్డినేటర్లు రమణారెడ్డి, జ్యోతి, మెప్మా, ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

## డ్రైనేజి సమస్య పరిష్కారం చేయాలి

**పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబర్ 23ప్రభాతవార్త:**

పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ పరిధిలోని శ్రీ పొట్టి శ్రీరాములు వీధి లో వర్షాకాలం వస్తే ప్రజల ఇక్కట్లు ప్రారంభం అవుతాయని, చిన్న వర్షానికే రోడ్డు పై రోజుల తరబడి నిల్వ ఉంటున్న వర్ష పు నీరు, దానితో పాటు దుర్వాసన, దోమల బెడద సమస్య అధికం అవుతుందని వీధి వాసులు పలుమార్లు పంచాయతీ అధికారులకు చెప్పిన పట్టించుకో లేదని స్థానిక ప్రజలు మంగళవారం జనసేన మండల నాయకులు శీలం శెట్టి లక్ష్మయ్య దృష్టికి తెచ్చారు. ఆయన వెంటనే స్పందించి డ్రైనేజి సమస్య పరిష్కారం చేయాలని అధికారుల దృష్టి కి తీసుకెళ్లి డ్రైనేజి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.



శివాలయంలో శ్రీ మంగళ గౌరీ దేవి అలంకారం



ప్రొద్దుటూరు అమ్మవారి శాలలో శ్రీ భవానీ దేవి అలంకారం



శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో శ్రీ మంగళ గౌరీదేవి అలంకారం



శ్రీ రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ భవానీ దేవి అలంకారం



శాస్త్రి నగర్ లోని శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయంలో శ్రీ భవానీ దేవి అలంకారం



శ్రీ లక్ష్మీ ్మ సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీ ధాన్య లక్ష్మి ్మ దేవి

## వన దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు

**రాయచోటి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**



పట్టణంలోనే కొత్తపేట ఠాగూర్ వీధి లో కార్తికేయ దసరా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన దుర్గమ్మ విగ్రహం మంగళవారం రోజు వన దుర్గ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు దసరా శరన్నవరాత్రుల అంగరంగ వైభవంగా రెండవ రోజు ప్రధాన అర్చకులు సిరివరం కార్తీక స్వామి కార్తికేయ దసరా ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తుల పెద్ద సంఖ్యలో హాజరయ్యారు దర్శించుకున్న భక్తులకు కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను అందజేశారు

## హనుమంతునికి ప్రత్యేక పూజలు

**బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :**



పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆశ్వీయుజ మాసం మొదటి మంగళవారం పురస్కరించుకుని ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి అభిషేకం, సిందూరం అర్చన, ఆకు పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయదాతలుగా పబ్బతి సత్యనారాయణ సతీమణి శ్రీదేవి,శివశంకర్రెడ్డి సతీమణి సురేఖ కుటుంబ సభ్యులతో పాటు ప్రత్యేక ఉభయదాతలై కుప్పం సుధాకర్సతీమణి ద్రాక్షాయణి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే అభయాంజనేయస్వామి వారిని పలువురు భక్తులు ,భక్తి, శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయనిర్వాహకులు వివి.రమణ పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## పావు కోడికి ముప్పావు మసాలా అన్నట్లుంది జీఎస్టీపై మోడీ వైఖరి

**వేంపల్లి: సెప్టెంబర్ 23 (ప్రభాత వార్త):**

పావుకోడికి ముప్పావు మసాలా అన్నట్లు ఉంది జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని మోడీ వైఖరి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5 ,12 ,18 ,28 గా నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీని 5 ,18 రెండు స్లాబులుగా చేసినందు వల్ల 345 వస్తువుల ధరలు భారీగా తగ్గుతాయని, దసరా, దీపావళి పండుగలు ముందుగానే వచ్చేసాయని ప్రధాని మోడీ ,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రజలను ఊదర గొట్టారు.కాపురం చేసే లక్షణం కాలి గోటి కాడనే కనబడుతుంది అన్నట్లు జీఎస్టీ సంస్కరణలు అమలులోకి వచ్చిన మొదటి రోజునే అంటే సెప్టెంబర్ 22వ తేదీనే అవి ఆచరణలో వైఫల్యం చెందాయి. పాలు ,కూరగాయలు , నిత్యావసర వస్తువులు ధరలు ఎక్కడా తగ్గలేదు .తగ్గించిన ధరల బోర్డులు కూడా ఎక్కడా కనిపించలేదు. మందుల ధరల్లో మార్పు లేదు అని తులసి రెడ్డి అన్నారు. ప్రజలకు వాతలు పెట్టి తర్వాత పూత (ఆయింట్మెంట్) రాసినట్లుంది మోడీ ప్రభుత్వ వైఖరి అని ఆయన దుయ్య బట్టారు. గత ఎనిమిది సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం ప్రజలపై గబ్బర్ సింగ్ ట్యాక్స్ వేసి ప్రజలను పీల్చి పిప్పి చేసిందన్నారు. ప్రపంచంలో అనేక దేశాలలో ఒకటి లేదా రెండు స్లాబులు మాత్రమే ఉన్నాయి అని, భారత దేశంలో నాలుగు స్లాబులు పెట్టడం సమంజసం కాదని ,ఇక్కడ కూడా ఒక్క స్లాబ్ మాత్రం పెట్టాలని అది కూడా ఐదు శాతం స్లాబ్ పెట్టాలని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ డిమాండ్ చేసినప్పటికీ మోడీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు. 8 సంవత్సరాల తర్వాత నాలుగు స్లాబ్ లను రెండు స్లాబులుగా కుదించి అది ఏదో ఘనకార్యం చేసినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరమన్నారు. మోడీ తానా అంటే చంద్రబాబు నాయుడు తందాన అనడం హాస్యాస్పదమన్నారు.మోడీ ప్రభుత్వానికి ప్రజల పట్ల అభిమానం ఉంటే జీఎస్టీని ఒక్క స్లాబ్ లోనే పెట్టాలని ,అది కూడా ఐదు శాతం స్లాబ్ లోనే పెట్టాలని ,పెట్రోలియం ఉత్పత్తులను జిఎస్టి పరిధిలోకి తేవాలని, జిఎస్టి సంస్కరణలు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు అయ్యేటట్లు చూడాలని తులసి రెడ్డి అన్నారు .అప్పుడే ప్రజలకు నిజమైన పండుగ అన్నారు .ప్రస్తుతానికి ప్రచార ఆర్భాటం తప్ప పండుగ వాతావరణం రాలేదన్నారు.

## రక్తం దానం చేయండి ఆరోగ్యంగా ఉండండి..

**సుండుపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని చిన్నగొల్లపల్లి గ్రామానికి చెందిన ఒక స్త్రీకి అత్యవసర సమయంలో ఖీవీఖీ పాజిటివ్ రక్తం కావాలని సత్య కుమార్ యువసేన వ్యవస్థాపకులు రెడ్డిచెర్ల శంకరయ్య ని సంప్రదించగా మిత్రుడు సూర్య ప్రకాష్ రెడ్డి కి తెలియజేయగా వారు రాయచోటి దీప బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేశారు. యువతకు ముఖ్యంగా చెప్పదలుచుకున్నది ఒకటే అపోహలు వీడండి,మీరు చేసే రక్తదానం మరొకరికి ప్రాణదానం..3 నెలలు లేదా 4 నెలలకు ఒక్కసారి రక్తదానం చేయడం వల్ల చాలా ఆరోగ్యంగా ఉంటారు..రక్త దానం చేయడానికి యువత ముందుకు రావాలని, యువత తలుచుకుంటే రక్త కొరత లేని సమాజాన్ని నిర్మించడం సాధ్యమని సత్య కుమార్ యువసేన వ్యవస్థాపకులు రెడ్డిచెర్ల శంకరయ్య తెలియజేశారు.

## ఓటర్ జాబితాను పక్కాగా రూపొందించాలి

కురబలకోట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :



శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ దృష్ట్యా ఓటర్ జాబితాను పక్కాగా రూపొందించాలని కురబలకోట తహశీల్దార్ దనుంజనేయులు, ఎంపిడిఓ గంగయ్యలు అన్నారు. మంగళవారం కురబలకోట తహశీల్దార్ కార్యాలయంలో బూత్‌లెవల్, సూపర్‌వైజర్లతో ఓటర్ జాబితా నిర్వహణపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025వరకు ఓటర్ జాబితా మ్యాఫింగ్ తప్పులు లేకుండా నిర్వహించాలన్నారు. ఓటర్ జాబితాలో సవరణలు, మార్పులు, చేర్పులు తదితర సందేహాలు సమస్యలు వస్తే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి పక్కాగా రూపొందించాలని వారు ఆదేశించారు. ఈ శిక్షణా తరగతుల్లో ఆర్ఐ శేషాద్రి, డిప్యూటి ఎంపిడిఓ, విఆర్ఓలు, సెక్రటరీలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఆరబ్ధ్ ఫ్రె షర్స్ ప్రోగ్రామ్

కడప, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



స్థానిక కెఎస్ఆర్ఎం కాలేజ్‌లో జరిగిన తొలి సంవత్సరం విద్యార్థుల ఫ్రెష్యర్స్ ప్రోగ్రాం ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో కెఒర్ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వారి విద్యా ప్రయాణం ఎలా ఉండాలి, చదువుపై దృష్టి ఎలా పెట్టాలి, క్యాంపస్ వాతావరణం ఎలా ఉంటుంది వంటి విషయాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీమతి కందుల రాజేశ్వరీ జ్యోతి ప్రజ్వలన తో మరియు గణపతి పూజతో ప్రారంభమైంది. కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ నైతిక విలువలు, మరియు భవిష్యత్తులో ఒక మంచి విద్యార్థి ఎలా ఎదగాలి అనే విషయాలపై ప్రేరణాత్మకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ న్ ప్రసాద్, హెచ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ రామచంద్ర రెడ్డి, కాలేజ్ కల్చరల్ హెడ్ డాక్టర్ వీర శంకర్ ఇతర అధ్యాపకులు మరియు అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవరచుకోవాలి

రాజంపేట, సెప్టెంబర్23 ప్రభాతవార్త




విద్యార్థి దశలోనే నాయకత్వం క్రమశిక్షణ అలవర్చుకోవాలని ప్రొఫెసర్ డి మురళీధర్ రావు అన్నారు. రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కడప, అన్నమయ్య జిల్లాల పరిధిలోని ఏబీవీపీ వారికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ మురళీధర్ , డా:టీ పెంచలయ్య , కళాశాల ప్రిన్సిపాల్ పురుషోత్తం , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు, పోరాటతత్వం, క్రమశిక్షణ అలవర్చుకోవడం అత్యంత అవసరమని సూచించారు. విద్యారంగ సమస్యలే కాకుండా సమాజ సమస్యలపై అవగాహన కలిగేలా చేస్తుందని పేర్కొన్నారు. ఏ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు నాగిరెడ్డి పవన్ కుమార్ సాయిహితేష్, అభిలాష్ ,రాజు పూర్వ కార్యకర్తలు ఆంజనేయులు,నవీన్ అవీన్,అశోక్ ,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ , రమణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సునీత నారాయణ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షిదేవిగా శ్రీ లక్ష్మీకామేశ్వరి అమ్మవారు

పీలేరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :



దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవరోజు మంగళవారం స్థానిక శ్రీ లక్ష్మి కామేశ్వరి దేవి మీనాక్షిదేవిగా దర్శనమిచ్చారు. గంగాభవాని అమ్మవారు, గండ బోయినపల్లి లో శ్రీ సత్యమ్మ తల్లి అమ్మవార్లు గాయిత్రీ దేవిగా ముస్తాబై భక్తులను అలరించారు. నవరాత్రుల సందర్భంగా రంగురంగుల విద్యుత్తు దీపాలంకరణలతో ఆలయాలను ముస్తాభు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీ సత్యమ్మ తల్లి. ఆలయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పులి సత్యనారాయణ రెడ్డి , సద్దల చక్రపాణి, ప్రభాకర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, రమేష్, సత్యనారాయణరెడ్డి, హరి, చంద్రశేఖర్, చిన్నపరెడ్డి, సర్పంచ్ గుర్రప్ప. ఆలయ పూజారి ఉత్తన్న స్వామి కృష్ణప్ప పాల్గొన్నారు.

## బిఎల్ఓలతో తాసిల్దార్ సమావేశం

సంబేపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



తాసిల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితాలో ఓటర్ల గుర్తింపు పై మంగళవారం బిఎల్వోలతో తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా తాసిల్దార్ సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ 2002 ఓటర్ జాబితా 2025 వాటర్ జాబితాలోనే నిజమైన ఓటర్లను గుర్తించాలని బి ఎల్ వో లను ఆదేశించారు ఓటర్ల జాబితాను బూతుల వారిగా చేపట్టాల్సిన పలు అంశాలపై ఆయన తెలియజేశారు మండల వ్యాప్తంగా పకడ్బందీగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ హుస్సేన్ సాబ్ ఆర్ఐ శ్రీనివాసులు నాయక్ పంచాయతీ సెక్రటరీలు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా దేవి నవరాత్రి ఉత్సవాలు

సిద్ధవటం సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



శరన్నవ రాత్రి ఉత్సవాల్లో బాగా ఊరురా సంబరం ఆరంభమైంది మండలంలోని మాచుపల్లి, పొన్నోలు, మాధవరం సాయి నగర్, సిద్ధవటం గ్రామాల్లో శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా 2 వ రోజు వివిధ వేషధారణలతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది ఈ సందర్భంగా సాయి నగర్ గ్రామంలోని భద్రావతి బావ నారాయణ స్వామి ఆలయంలో దుర్గాదేవి అమ్మవారు గాయత్రి దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చింది ఆలయ పూజారి అమర్నాథ్ శర్మ మాట్లాడుతూ దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఊరు రా వైభవంగా జరుగుతున్నాయని అమ్మవారిని దసరా వేడుకల్లో ప్రత్యేక పూజలు చేసిన వారికి అన్ని విధాలుగా ఆయురారోగ్యాలతో ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పుంగనూరు పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

పీలేరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :



నిరసన తెలుపుతున్న దృశ్యం

పుంగనూరులో ఓ పాఠశాల గుర్తింపును రద్దుచేసి, విద్యార్థిని సాత్విక నాగశ్రీకి న్యాయం చేయాలని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ్ తెలిపారు. మంగళవారం వారు ఈ మేరకు స్థానిక పీలేరు గాంధీ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమ్ వర్క్ చేయలేదనే కారణంతో విద్యార్థినిని కొట్టి తలకు గాయం చేసిన ఉపాధ్యాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని అరెస్ట్ చేసి, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సాత్విక నాగశ్రీ తల్లి ఒంటరి మహిళని, ఆమెకు ఎలాంటి ఆర్థిక స్తోమతలేదని ప్రభుత్వం, విద్యాశాఖ మరింత బాధ్యతగా స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సాత్విక కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్, లోకేష్, యశ్వంత్, రాజేష్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పూనా ఒప్పంద దుర్దినం

మదనపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

బాబాసాహెబ్ అంబేడ్కర్ రక్త మాంసాలను ఎరగావేసి, బ్రిటిష్ వారితో పోరాడి సాధించిన కమ్యూనల్ అవార్డును హరించిన పూనా ఒప్పంద దుర్దినం సెప్టెంబర్ 24.అని, ఈసందర్భంగా విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ), భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) సంయుక్తంగా నిర్వహిస్తున్న, రాజ్యాంగం రాజకీయ హక్కులు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల అవగాహన సదస్సుకు వీసీకే, బాస్ నాయకులతోపాటు, విద్యార్థి, ఉద్యోగ సంఘాల నాయకులు హాజరై జయప్రదం చేయాలని బాస్ అధినేత పీటీయం శివప్రసాద్ పిలుపునిచ్చారు. అందులో భాగంగా బుధవారం స్థానిక కదిరి రోడ్డులోని, సూర్య టవర్స్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఒక్కరోజు శిక్షణా శిభిరం నిర్వహిస్తున్నామని, కావున వీసీకే, బాస్ నాయకులు, విద్యార్థి, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఈ శిక్షణా శిభిరానికి హాజరై జయప్రదం చేయాలని శివప్రసాద్ పిలుపునిచ్చారు.

## స్మార్ట్ కార్డుల పంపిణీ

పీలేరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:



స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

స్మార్ట్ కార్డుల ద్వారా ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అందించడానికే కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పీలేరు ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, బీసీ నాయకుడు పోలిశెట్టి సురేంద్ర తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ నల్లగుట్టలో ఉన్న 2వ నెంబరు చౌక దుకాణంలో లబ్ధిదారులకు వారు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సున్నితమైన సమాచారాన్ని సురక్షితంగా నిల్వ చేసే, తద్వారా ప్రభుత్వ పథకాలు మరింత సమర్థవంతంగా లబ్ధిదారులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని అంకాళమ్మ ఆలయ చైర్మన్ కోడి రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు జయచంద్రా రెడ్డి షామియానా జయన్న, రెడ్డి ముని, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శారదాదేవి అలంకారంలో అమ్మవారు..

బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి శాలలో శ్రీదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ శారదాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారని అమ్మవారిశాల అధ్యక్షుడి అయ్యపు వెంకట సురేష్ బాబు అన్నారు. మంగళవారం ఉభయ దాతలైనా మదళ్ళపల్లి సత్య నారాయణ ధర్మపత్ని తాయారమ్మ, బద్దిశెట్టి విజయ్ కుమార్ ధర్మపత్ని సంధ్యారాణి, యాదాల సురేంద్ర ధర్మపత్ని జోహ్న పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు యాదాళ్ల వెంకటసుబ్బయ్య,కార్యదర్శి సుం కు సురేష్ బాబు, దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు, ముచ్చర్ల శేషయ్య, మహిళ మండలి అధ్యక్షురాలు పబ్బతి లక్ష్మీదేవి, యాదాల్ల సురేంద్ర, సుంకు నాగేశ్వర రావు, పబ్బతి నాగేశ్వరరావు, ముచ్చర్ల రాధ కృష్ణ, సత్య నారాయణ,మ్యాక సుధాకర్, దుగ్గిశెట్టి గుర్రయ్య, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మురికి నీరు నిలువ లేకుండా పూడిక తొలగించాలి

కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:



కురుస్తున్న భారీ వర్షాల కారణంగా డ్రైనేజీ వ్యవస్థ సక్రంగా ఉండేటట్లు చూడాలని, వర్షపు నీరు కాలువలలు రోడ్లలోనూ నిలువ లేకుండా సక్రమంగా ప్రవహించేలా తగు జాగ్రత్తలు చేపట్టాలని సంబంధిత అధికారులను కడప కార్పొరేషన్ ప్రజా వైద్యాధికారి డాక్టర్ సౌదా గిరి రమేష్ కోరారు. మంగళవారం కడప నగరం పలు జోన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నార్త్ జోన్ లో క్లాప్ ఆటోలు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించాలని సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలని, వెస్ట్ జోన్ లో నీ అలంకానిపల్లె దస్తగిరి పేట లో డ్రైనేజీ వ్యవస్థ కాలువలు నిండుకున్నాయని, వాటిని శుభ్రం చేయాలని, ఖాళీ ప్రదేశాల్లో ఉన్న నీళ్లను తొలగించి నిలిచి ఉన్న నీళ్లలో ఆయిల్ బాల్స్ వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మలేరియా అధికారులకు నగరంలో ఉన్న అన్ని ప్రాంతాలకు సకాలంలో ఫాగింగ్ దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేయాలని కూడా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగసుబ్బయ్య, పూజిత్ రెడ్డి, చలపతి, సెక్రటరీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ధన్వంతరి జయంతి

ప్రొద్దుటూరు అర్బన్ , సెప్టెంబర్ 23, ప్రభాత వార్త :



స్థానిక జిల్లా ఆస్పత్రి లోని ఆయుర్వేద వైద్యశాలలో మంగళవారం దన్వంతరి జయంతి సందర్భంగా జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ధన్వంతరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యురాలు ఆపర్ణ శ్రీరాం మాట్లాడుతూ ఆయుర్వేదం ఎంతో ప్రాచీనమైన గొప్ప వైద్యమన్నారు. కార్యక్రమంలో యునాని వైద్యుడు నిరంజన్ నాయక్, ఆయుర్వేద కాంపౌండర్ అంకాల్రెడ్డి, హోమియో కాంపౌండర్ మహేశ్వరయ్య, ఎమ్ఎన్ఐ రమణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే పశువైద్యశాలలో పశుసంవర్ధకశాఖ ఏడీఆర్ ధనుంజయరెడ్డికి పశువులకు అవసరమయ్యే ఆయుర్వేద మందులను అపర్ణ అందచేశారు.

## 15రోజుల్లో కోళ్ళఫారంలో కోళ్ళు ఖాళీ చేయండి

నిమ్మనపల్లె, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలం రెడ్డివారిపల్లె పంచాయితీ పిట్టావాండ్లపల్లె సమీపాన కోళ్ళఫారంలో పారిశుద్ధ్యం లోపించడంతో ఈగలు ఎక్కువ కావడం, గ్రామస్థులు స్థానిక ఎంపిడిఓ, ఎస్ఐ, తహశీల్దార్లకు ఫిర్యాదు గతంలో చేయడం విదితమే. కాగా మంగళవారం కోళ్ళపారం యజమాని గోపాల్‌రెడ్డి నుంచి లీజుకు తీసుకొన్న ప్రీమియం చెక్కుసేడ్‌కు ప్రైవేటు లిమిటెడ్ వారితో, గ్రామస్థులతో పిట్టావారిపల్లె గ్రామంలో ఎంపిడిఓ రమేష్‌బాబు, ఈఓఆర్డి బాలరాజు, ఆర్ఐ రమేష్ తదితరులు విచారణ జరిపి 15రోజుల్లో ఫారంలోని కోళ్ళను ఖాళీ చేయాలని రాతపూర్వకంగా పత్రాలు తీసుకొన్నారు. ఇదివరకు లీజుకు తీసుకొన్న వారు సరైన సమయానికి మందులు వాడకపోవడం, వాడిన మందులు కూడా నకిలీ మందులు కావడంతో ఈగలు ఎక్కువగా గ్రామంలోని ఇండ్లల్లోకి రావడం జరిగింది. ఫలితంగా గ్రామంలో ఎక్కువ మంది జ్వరాల బారిన పడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గాయత్రితో పాటు పలువురు గ్రామీణులు పాల్గొన్నారు.

## మదనపల్లె జిల్లాపై అసెంబ్లీలో ఎమ్మెల్యే చర్చ

మదనపల్లె, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :



మదనపల్లెను జిల్లా కేంద్రంగా చేయాలంటూ మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మంగళవారం అసెంబ్లీలో మాట్లాడారు. అదే విధంగా టమోటా మార్కెట్‌యార్డు ఆసియా ఖండంలోనే అతి పెద్దదని 50ఎకరాల్లో మార్కెట్‌యార్డు నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలంటూ ఎమ్మెల్యే అసెంబ్లీలో స్పీకర్ దృష్టికి తెచ్చారు. అదే విధంగా పట్టణంలో ట్రాఫిక్ రోజు రోజుకు జఠిలంగా ఉందని వీటి పరిష్కారానికి కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారని గుర్తు చేశారు. మదనపల్లెను బ్రిటీష్ పాలనలోనే మద్రాసు తరువాత రెండవ రాజధానిగా మదనపల్లెను గుర్తించారని ఇక్కడ విశాలమైన ప్రభుత్వ భవనాలు ఉన్నాయని, జిల్లాగా మదనపల్లెను ప్రకటించిన వెంటనే ప్రభుత్వ కార్యాలయాలకు కొరత లేదన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మదనపల్లెపై ప్రత్యేక శ్రద్ధ చూపి జిల్లాగా ప్రకటించాలని కోరారు.

## ట్రంప్ విధానాలను వ్యతిరేకిస్తు ఎస్ఎఫ్ఐ నిరసనలు

మదనపల్లె, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :




అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలను వ్యతిరేకిస్తూ పట్టణంలోని కేఎఫ్‌సి ఎదుట ఎస్ఎఫ్ఐ, బివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం శ్రీనివాసులు మాట్లాడుతూ హెచ్1-బి వీజా లక్షడాలర్లు పెంచడమంటే అమెరికాలోని భారతీయులను ఇంటికి పంపించే కుట్రలో భాగమే అన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతీకార, కక్షపూరిత, ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతో పలువురికి ఇబ్బందికరంగా ఉందన్నారు. అమెరికా తమ వాణిజ్య ప్రయోజనాల కోసమే భారతదేశంపై లేనిపోని ఆంక్షలను విధించిందన్నారు. తాజాగా ట్రంపు తీసుకొన్న వీసా రుసుం పెంపు నిర్ణయం భారతదేశానికి, అమెరికా దేశంలో పనిచేస్తున్న వారికి నష్టదాయకంగా తయారైందన్నారు. మోడీ, ట్రంపు మద్య కుదరిని ఒప్పందమే దేశానికి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి హరినాథ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహా, నాయకులు సుల్తాన్, చరణ్, రవి పాల్గొన్నారు.

## రైతులను బిక్షగాళ్లుగా మార్చడం తగదు

బద్వేలు , సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త) :



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి వ్యవసాయం ఉనికి లేకుండా చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని సీపీఐఎం జిల్లా స్టాండింగ్ కమిటి మెంబర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక భగత్‌సింగ్‌నగర్‌లో ని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 15 నెలలుగా ఏ ఒక్కరికి పంట బీమా పరిష్కారం చూపలేదని,ముఖ్యమంత్ర్రి రైతులు పండించే ధాన్యం తినడానికి , ఎగుమతికి పనికి రాదని కేవలం మద్యం తయారీకే తప్ప వరి ఎందుకు పనికి రాదని అనడం బాధాకరమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటినుంచి యూరియా, విత్తనాల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. 15నెలలు గడుస్తున్నా నేటికి వారు ఇచ్చిన జీవో గురించి ఊసే ఎత్తకపోవడం సరికాదన్నారు. తక్షనమే నయోజకవర్గంలోని పెద్దచెరువు, కలసపాడు మిని రిజర్వాయర్‌గా చేసి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ ఎంఎల్ జిల్లా కమిటి సభ్యులు జకరయ్య, అనిల్, రామరాజు, బాబు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు

బద్వేలు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :



పట్టణంలో సాయంత్రమయ్యే సరికి ప్రైవేటు బస్సుల వ్యవహార శైలిట్రాఫిక్‌కు అడ్డంగా మారి ఇబ్బందులు కలిగించేలా వ్యవహరిస్తున్నారని అర్బన్ సీఐ లింగప్ప అన్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో ప్రైవేటు బస్సుల, లాడ్జీల యాజమాన్యంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు బస్సులు ఇతర దూర ప్రాంతాలకు వెళ్లేందుకు అనేక వాహనాలు 6 నుంచి పట్టణంలో మొదలై ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తున్నాయని వీటివలన ఇతర వాహనాలు, ప్రజలకు ఇబ్బందిగా మారిందన్నారు. ప్రైవేటు బస్సులు, ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఒక నిర్దేశ ప్రదేశాన్ని ఏర్పాటు చేసుకుని అక్కడి నుంచి ప్రయాణీకులను తీసుకెళ్లాలి తప్ప రోడ్డుకు అడ్డంగా నాలుగు రోడ్ల కూడలిలో పెట్టి ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యం డ్రైవర్లకు సూచనలు ఇవ్వకపోతే కఠిన చర్యలు తప్పవన్నారు. అలాగే పట్టణంలోని లాడ్జిలలో కొత్త వ్యక్తులు వచ్చిన వెంటనే వారి వద్ద నుంచి ఆదార్ కార్డులు సేకరించి రూములు ఇవ్వడమే కాకుండా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనుమానితులు ఎవరైనా ఉంటే పోలీసులను సంప్రదించాలన్నారు. లాడ్జిలో దిగే ప్రతివ్యక్తి వివరాలు రికార్డులో పొందుపరుచుకోవాలని లాడ్జి యాజమాన్యానికి సూచనలు ఇచ్చారు. పట్టణంలో అనేక మార్పులు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని లేనిపక్షంలో చర్యల తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

## ఉత్పత్తులు,బొమ్మలతయారి పై అవగాహన

చిట్వేలి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:



ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ్ మాసోత్సవం, ఏడవ సెషన్ లో భాగంగా "వోకల్ ఫర్ లోకల్" నినాదంతో స్థానిక ఎన్.ఉప్పరపల్లి ఐసిడిఎస్ కేంద్రంలో సిడిపిఓ నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఉత్పత్తులు,బొమ్మలు, పోషక పదార్థాల తయారీపై అవగాహన కలిగించారు. సిడిపిఓ మాట్లాడుతూ స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించి ఆర్థిక స్వావలంబన పెంపొందించడానికి తోడ్పాటు అందిస్తుందన్నారు. చిన్న చిన్న వంటకాలు, బొమ్మల తయారీ ద్వారా పిల్లల్లో సృజనాత్మకత మరియు పోషకాహారం పై అభిరుచి పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమం లో సూపర్వైజర్లు వసుంధరమ్మ, సురేఖ రాణి,విజయ కుమారిలు పాల్గొని సెషన్ ను పర్యవేక్షించారు. చిన్న పిల్లల ద్వారా స్థానిక సంప్రదాయాలను అనుసరించి బొమ్మలు, వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు.

## రక్తదానం నిర్వహించిన భాజపా నాయకులు

ఖాజీపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:

ఖాజీపేట మండల బిజెపి నాయకులు మైదుకూరు నందు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం నందు పాల్గొని రక్తదానాన్ని చేశారు. వివరాల్లోకి వెళితే... ఖాజీపేట మండల భాజపా నాయకులు మంచాల రాజశేఖర్ రెడ్డి , మాల కొండయ్యలు భాజపా ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదానాన్ని చేశారు. ఈ సందర్భంగా ఖాజీపేట నాయకులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సామాన్యునికి అందుబాటులోకి ధరలు తీసుకుని రావటం కోసం జిఎస్టి స్లాబులను తగ్గించడం వలన దాదాపు 375 రకాల వస్తువుల ధరలు సామాన్యులకు ప్రత్యేకించి మధ్య తరగతి కుటుంబీకులకు అందుబాటులోకి వచ్చాయని అందుకు గౌరవ సూచకంగా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. భాజపా నాయకులు మాలకొండయ్య ఆచారి మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితా నుండి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి భారతదేశాన్ని చేర్చడమే లక్ష్యంగా శ్రమిస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షులు మైదుకూరు భాజపా నియోజకవర్గ సమన్వయకర్త మాచునూరు సుబ్బరాయుడు, భాజపా నాయకులు పాల్గొన్నారు.



రక్తదానం నిర్వహిస్తున్న నాయకులు

## గాయత్రి అలంకరణలో అమ్మవారు

మదనపల్లె, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :



దసరా బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఉత్సవాలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం 6గంటలకు సుప్రభాతం కార్యక్రమాన్ని నిర్వహించారు. 7గంటలకు అభిషేకం, 8గంటలకు మహా మంగళి హారతి, 9.30గంటలకు తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం 5.30గంటలకు సారె కార్యక్రమం, 7గంటలకు గాయత్రి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదారులుగా ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు పి.ఓంప్రకాష్, ప్రధాన కార్యదర్శి దేవతాసతీష్, కోశాదికారి గిరిధర్, పలువురు ఆర్యవైశ్యంసంఘం ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయంలో వైభవంగా జరుగుతున్నాయి.

## అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధనలో మెళకువలు

బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :

గత రెండు రోజులుగా పట్టణంలోని రత్నం ఇంగ్లీషు మీడియం పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే పాఠశాల సిబ్బందికి మెళకువలను తెలియజేశారు. తద్వారా వారు బోధనా పద్ధతులను మెరుగుపరుచుకుని విద్యార్థులకు మరింత సులభంగా అర్థం చేసుకునే బోధించి వారిలో జ్ఞానాన్ని వికసింప చేయడమే లక్ష్యంగా కార్యక్రమం రూపొందించినట్లు పాఠశాల కరస్పాండెంట్ రత్నం తెలిపారు. ఇందులో భాగంగా ప్రముఖ విద్యావేత్త సివి.నాగేశ్వరరావు, మరొక విద్యావేత్త కొలిశెట్టి శివ ప్రసాద్‌లతో పాటు ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ శ్రీనివాసులురెడ్డి, రాధిక స్కూల్ అధినేత విజయభాస్కర్‌లు ఉపాధ్యాయులను ఉద్దేశించి పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ తరగతులలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని శిక్షణా తరగతులను వినియోగించుకున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యావేత్తలను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సరోజమ్మ, జయమ్మ, కల్పన, రాజకుమారి, బ్యూలా, చంద్రకళ, అనూష, జిలానీ, రజియా, పార్వతి, నాగసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మిదేవి ఆలయంలో...

బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :



దసరా ఉత్సవాలలో భాగంగా మహాలక్ష్మిదేవి ఆలయంలో మంగళవారం అమ్మవారు ధనలక్ష్మిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయకమిటి అధ్యక్షులు పివిఎన్. ప్రసాద్, సెక్రటీరి కొలిశెట్టి రమేష్, ట్రెజరర్ చీదళ్ల వెంకటసుబ్బయ్యలతో పాటు పలువురు కమిటి సభ్యులు ఆధ్వర్యంలో మహాలక్ష్మిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం ధనలక్ష్మి అలంకారంలో ఉన్న అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. పగలు ఉభయదాతలుగా కీశే. ఓలేటి వెంకటేశ్వర్లు, తులసి వెంకటసుబ్బయ్య, కీ.శే.శ్రీరామ్ హజరత్‌రావు, కీ.శే. సుంకు గుర్రమ్మ, వల్లంకొండు సత్యనారాయణలు కాగా రాత్రి ఉభయదాతలుగా కీ.శే. మెంటా రామయ్య సతీమణి అనంతలక్ష్మి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటిసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పత్తి శ్రీనివాసులు, తుమ్మలపెంట సుధాకర్, జూటూరు రవి, మాలేపాటి వెంకటసుబ్బయ్య(బీమా), కొలిశెట్టి శివప్రసాద్, మాలేపాటి సురేష్‌బాబు,సురేష్, వల్లంకొండు నాగరాజు తోపాటు పత్తి రమాదేవి,అనురాధా, కొలపర్తి హేమంత్ కుమార్, వెంకటసుమంత్, సుంకు నాగేంద్రకుమార్, పుల్లయ్య, లోకేష్, గ్రంధి సుమన్, తోపాటు పలువురు పాల్గొన్నారు. చిన్ని బసవయ్య, పత్తి నాగేంద్ర ప్రసాద్, సురేష్ , మధు, చిన్ని సురేష్, పత్తి నరసింహా , దర్శి వెంకటేశ్వర్లు సరాబు పెంచలయ్య తో పాటు పలువురు ఉభయదాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.

## శ్రీగాయత్రీ మాతగా శ్రీ అంకాలమ్మ తల్లి

పీలేరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వాసుపత్రావరణంలో వెళుతున్న శ్రీ అంకాలమ్మ దేవత దేవస్థానం నందు దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు శ్రీ అమ్మవారు శ్రీ గాయత్రీ మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి, పరిమళభరిత పుష్పాలతో శ్రీ అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. తదుపరి మహిళల చే శ్రీ అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించడమైనది. త్రిమూర్తుల అంశ, వేదమాత, సకల మంత్ర శక్తి దేవత అయిన గాయత్రీ మాతను పూజించడం వలన ఆరోగ్యం, చక్కని విద్య, సత్ప్రవర్తన కలుగుతాయని గాయత్రి మాత పూజ యొక్క విశిష్టతను గూర్చి అర్చకులు భక్తులకు తెలియజేశారు. పూజలో పాల్గొన్న భక్తులందరికీ తీర్థప్రసాదాలు వితరణ చేయడమైనది. భక్తులందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్ రామ కృష్ణారెడ్డి మరియు కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## జీవనశైలి మార్పుతో జబ్బులను నియంత్రణ చేయవచ్చు

కలికిరి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:

చక్కటి జీవనశైలి పాటిస్తే రక్తపోటు, షుగర్, క్యాన్సర్, గుండె జబ్బులు, పక్షవాతం వంటి జబ్బులను నియంత్రణ చేసుకోవచ్చని మేడికుర్తి పీహెచ్‌సీ వైద్యులు డా.కావ్యగంధ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మహ్మద్ రఫీ అన్నారు. యళ్లంపల్లి గ్రామంలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ (ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ రెడ్డిరామ్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మహ్మద్ రఫీ లైఫ్‌స్టైల్ మార్పు గురించి అవగాహన కల్పించారు. జబ్బులు వంశపారంపర్యంగా కూడా వచ్చే అవకాశం ఉందని మరియు ఎక్కువ ఒత్తిడికి గురి కావడం, ఆలోచనలు, ఆతృత, ఉప్పు ఎక్కువ వాడడం సరైన వ్యాయామం లేకపోవడం అతిగా తినడం వంటివి దోహదం చేస్తాయన్నారు. రోజూ ఆసనాలు, అరగంట నడక, ఎక్కువ నీరు తాగడం, ఆకు కూరలు, కాయగూరలు తినడం, మాంసాహారం తక్కువగా తినడం, పొగాకు, కట్లుపొడి, చుట్టలు, సిగరెట్‌లు, ఆల్కహాల్ తాగరాదన్నారు. అనంతరం గర్భిణీలకు పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి అందజేశారు. అనంతరం స్వస్థ నారీ ప్రతిజ్ఞ మహిళల భాగస్వామ్యంతో చేయించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ శాంతకుమారి, సబ్ యూనిట్ అధికారి ముజీబ్, పర్యవేక్షకులు సుధాకర్, గిరిజ, ఎంఎల్‌హెచ్‌పీ షహీదా, పావనీ, నాగవేణి, కృష్ణకుమారి, ఏఎన్ఎం రాజేశ్వరి, పురుష ఆరోగ్య కార్యకర్త జగన్‌మోహన్, అంగన్‌వాడీ టీచర్లు శాంతమ్మ, ప్రశాంతకుమారి, నాగరత్న, సుమలత, రెడ్డెమ్మ, షంషాద్‌బీ, ఆశా కార్యకర్తలు మంజుల, సుమలత, ఖాదర్‌బీ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**NAME CHANGE**

Theetla Snehitha (Old Name),D/o T.John Christopher, R/at D.No. 3/2179, Raja Reddy Street, Kadapa, YSR Kadapa Dist-516001,AP, have changed my name to Theetla Sherlyn Snehitha (New Name).

**RAJAMPETA MUNICIPALITY**

**e-Procurment Tender Notice**

| S.No. | 'e'-Procurement Notice No. | Number of Works | Estimate Contract Value(In Lakhs) |
|---|---|---|---|
| | 25/GF/DEE/AE/2025-26 to 26/GF/DEE/AE/2025-26 & 27/15th F.C/DEE/AE/2025-26 | 3 | 13.63 |
| | Bid document download start date | 23.09.2025, 10.00AM | |
| | Bid document download end date | 07.10.2025, 3.00PM | |
| | Last date of receipt of Tender | 07.10.2025, 3.30PM | |

Furter details can be seen @ 'e' - Procurement Market Place in https://tender.apeprocurment.gov.in/,Contract No:9989051971

**COMMISSIONER**
**RAJAMPET MUNICIPALITY**

# ఫార్మకో విజిలెన్స్ ఉత్సవాలలో విజేతలకు బహుమతులు

రాజంపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త




స్తానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ఫార్మకో విజిలెన్స్ ఉత్సవాలలో జరిగిన పోటీలలో విజేతలకు అన్నమాచార్య విద్యాసంస్థల వై చైర్మన్ చొప్ప ఎల్లారెడ్డి ,అన్నమాచార్య యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ సాయిబాబా రెడ్డి, అన్నమాచార్య ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణలత బహుమతులు ప్రధానం చేశారు. కళాశాల వైస్ చైర్మన్ సి.ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఉత్సవాలు విద్యార్థి యొక్క జ్ఞానాన్ని ఫార్మసీ రంగంలో చురుగ్గా పెంచుకోవడానికి మంచి అవకాశం అన్నారు. అన్నమాచార్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్, డాక్టర్.ఈ సాయిబాబా రెడ్డి మాట్లాడుతూ ఔషధ రంగంలో ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. స్లోగన్ వ్రాత పోటీ విభాగంలో మొదటి బహుమతి ఐదో సంవత్సరం ఫార్మా డీ విద్యను అభ్యసిస్తున్న ఆర్ వర్షిని శ్రీ పొందగా రెండో బహుమతి టీ వినోద్ కుమార్ ,కే. వంశీకృష్ణ టీ విశ్వతేజ బృందం పొందారు. అలాగే ఈ పోస్టర్ ప్రదర్శనలో నాలుగో సంవత్సరం ఫార్మా డీ విద్యను అభ్యసిస్తున్న కే వంశీకృష్ణ పొందగా రెండో బహుమతి మూడో సంవత్సరం ఫార్మా డి విద్యను అభ్యసిస్తున్న కే శిల్ప పొందారు. క్విజ్ పోటీల్లో యూసఫ్ దిల్దార్ జహాన్, ఎస్ అప్సనా పొందగా, రీల్స్ పోటీలో టీ ప్రవీణ్ రాయి మొదటి బహుమతి సాధించగా ఏంజెల్ రెండో బహుమతి సాధించారు. మేమ్స్ పోటీలో ఎస్ సౌమ్య, సి సాయి సుకీర్తన్ రెడ్డి బహుమతులు పొందగా క్విజ్ పోటీలో నాలుగో సంవత్సరం ఫార్మా డి విద్యార్థులైన కే వంశీకృష్ణ, పి, పవన్ కుమార్, జే.విశ్వతేజ, పి .శివ ,సోనియా, ఎస్ అప్సనా, ఎస్ సర్వర్, వి, భాను, అలాగే రెండో బహుమతి 5వ సంవత్సరం విద్యార్థులైన బి. లిఖిత ,డి ఏ లక్ష్మి, ఎస్, నుస్రుత్ ,యశస్, షహింతాజ్, ఎన్. కళ్యాణి, సి ,జమున పొందారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కళాశాల ఫార్మసీ ప్రాక్టీస్ అధ్యాపక బృందం డాక్టర్ డి గిరి రాజా శేఖర్, ఎస్ఎస్ శ్రావణ కుమారి, మణిదీప్ రాయల్, వినీల హాసినిలను అన్నమాచార్య విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ సి ,గంగిరెడ్డి అభినందించారు.

## సుగవాసికి అసెంబ్లీ ఘన నివాళి

రాజంపేట, సెప్టెంబర్23 ప్రభాతవార్త



రాయచోటి మాజీ శాసనసభ్యులు రాష్ట్ర అసెంబ్లీ మంగళవారం ఘన నివాళి అర్పించింది. ఈ ఏడాది మే 6న మరణించిన సుగవాసికి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ 1977లో మొదటిసారి శాసనసభ్యులుగా ,1983లో స్వతంత్ర శాసన సభ్యునిగా, 1984లో రాజంపేట ఎంపీగా, 1999లో మరల ఎమ్మెల్యేగా నియోజవర్గానికి సుగవాసి చేసిన సేవలు వివరించారు. ప్రజాసేవే లక్ష్యంగా పని చేసారని ఆయనతో కలిసి తాను కూడా పనిచేసినట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధిగా సుదీర్ఘ అనుభవంతో ఆయన ప్రజలకు చేసిన సేవలు విశేషంగా కొనియాడారు. అలాగే రాజంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కసిరెడ్డి మదన్మోహన్ రెడ్డికి కూడా అసెంబ్లీ నివాళులర్పించింది.

## వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :





వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. మదనపల్లె మండలం వేంపల్లికి చెందిన హిమగిరి (16) ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడగా, నిమ్మనపల్లి మండలంకు చెందిన వెంకటరమణ (58) పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుటుంబసభ్యుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె మండలం వేంపల్లికి చెందిన లేట్ శంకర కుమారుడు ఎం.హిమగిరి (16) 10వ తరగతి ఉత్తీర్ణత కాకపోవటంతో చదువుమానేశాడు. అప్పటి నుంచి మోకానిక్ షెడ్డులో పనిచేస్తున్నాడు. సోమవారం పనికి వెళ్లకపోవటంతో కుటుంబసభ్యులు మందలించారు. దీంతో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిమ్మనపల్లె మండలం చౌకిళ్ల వారిపల్లిలో నివాసం వున్న వెంకటరమణ కూలీపనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఇతను కుటుంబసమస్యలతో సోమవారం రాత్రి పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు ఆతన్ని జిల్లా ఆసుపత్రికి తరలించగా, పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## మామ,కోడలిపై దాడి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :

భూ సమస్యలతో మామ, కోడలిపై దాడికి పాల్పడిన సంఘటన మంగళవారం జరిగింది. బాధితుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. గుర్రంకొండ మండలం తుమ్మలగొందికి చెందిన వెంకటరమణ కుటుంబసభ్యులకు దాయాదులతో భూ సమస్యలు వున్నాయి. మంగళవారం ఉదయం వీరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో శాంతమ్మ (45), మామ వెంకటరమణ (65)లపై దాయాదులైన జె.వెంకటరమణ, క్రిష్ణయ్యలు దాడి చేసి గాయపరిచారు. తీవ్రంగా గాయపడిన వీరిద్దరని ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. గుర్రంకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హెచ్ఐవిపై విద్యార్థులకు అవగాహన

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :




అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఆర్ఆర్ఎస్ అధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని మహిళా జూనియర్ కళాశాలలో ఎఈఎస్ మైబైల్ వ్యాన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధి గురించి విద్యార్థులు అవగాహన కల్పించుకుని గ్రామల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా సమాజంలో హెచ్ఐవిపై ఉన్న అపోహలను తొలగించి, బాధితుల పట్ల మానవతా దృక్పథాన్ని పెంచుతాయన్నారు. హెచ్ఐవి వ్యాధి వ్యాప్తి, నివారణల గురించి వీడియోల ద్వారా విద్యార్థులకు తెలిపే కార్యక్రమం నిర్వహించిన ఆర్ఆర్ఎస్ సంస్థను అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఆర్ఎస్ పురుషోత్తం, సిబ్బంది జనార్ధన్, కిరణ్, సమీరా తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పనిగంటల చట్టాన్ని ఉపసంహరించాలి

అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త




ధరలకు అనుగుణంగా జీతాలు పెంచమంటే, కూటమి ప్రభుత్వం పని గంటల పెంచడం, అసెంబ్లీలో చట్టం చేయడం దుర్మార్గమని, కార్మికులకు ద్రోహం చేయటమేనని, అన్నమయ్య జిల్లా, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, సిఐటియు జిల్లా నాయకులు ఆర్.వెంకటేష్ ,తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను, లేబర్ కోడ్ లో భాగంగా, రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బిజెపిల సంయుక్త కూటమి ప్రభుత్వం యధాతథంగా అమలు చేస్తూ దారుణంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. అనేక త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని ఒక్క కలం పోటుతో రద్దు చేశారని, కనీసమైన చర్చను సైతం అసెంబ్లీలో జరపకుండా ఏకగ్రీవంగా కార్మిక వ్యతిరేక తీర్మానాన్ని మూడు పార్టీల నాయకులు ఆమోదించారని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న ఎనిమిది గంటల పని విధానం, 12 గంటల వరకు చేయించుకోవచ్చని, శాసనసభలో చట్టం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో, కోడూరు మండల సిఐటియు ఉపాధ్యక్షులు, లింగాల యానాదయ్య, ఓబులవారిపల్లి మండల నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీదేవి అలంకారంలో ఇరుగులమ్మ తల్లి

గాలివీడు, సెప్టెంబర్ 23(ప్రభాతవార్త):

దేవీ నవరాత్రుల్లో రెండవ రోజు ఆశ్వయుజ శుక్ల తదితయ నాడు కదంబవనవాసిని అయిన ఆ పరమేశ్వరి శ్రీ గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని గోపనపల్లె గ్రామం పూజారివాండ్లపల్లెలో వెలసిన ఇరుగులమ్మ తల్లి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వేదపండితులు నాగఫణికిశోర్‌శర్మ మాట్లాడుతూ ఆదిశంకరాచార్యులు ఆరాధించిన గాయత్రీదేవిని దర్శించినంత మాత్రానే మనసు పులకితమౌతుందన్నారు. దైవశక్తులకే మూలాధారం అయినటువంటి శ్రీ గాయత్రీ మాతను ధ్యానిస్తూ, ఆమె సర్వ మంగళ రూపాన్ని దర్శించుకునే భక్తుల ఇంట సిరి సంపదలకు లోటు కలుగనీయదని వ్యాఖ్యానించారు.

## స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

రామాపురం సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సరస్వతిపల్లె సొసైటీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని చిట్లూరు పంచాయతీ చెనిక్యాయలపల్లెలో మంగళవారం 33 చౌకదుకాణాల డీలర్ లక్ష్మయ్య ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కార్డుల్లో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టి వికలాంగులు దీర్ఘకాలిక వ్యాధితో బాధపడే వారికి వృద్ధులకు ఈనెల 26 నుంచి ఇంటి వద్దకు రేషన్ సరుకులు తీసుకుపోయి రేషన్ డీలర్లు పంపిణీ చేస్తారని ఆయన తెలియజేశారు. ఈ స్మార్ట్ కార్డు వల్ల ప్రతి లబ్ధిదారుడు ఒకటో తేదీ నుంచి నెల చివరి వరకు నిత్యవసర సరుకులు తీసుకెళ్లవచ్చని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవదర్శన్ రెడ్డి సహదేవ రెడ్డి రామకృష్ణ గౌడ్ గణేష్ ప్రభాకర్ లక్ష్మయ్య రామాంజనేయులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అధికారులకు చర్యలు తప్పవు

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



నియోజకవర్గంలో డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న అధికారులపై భవిష్యత్తులో చర్యలు తప్పవని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కుమారుడు నంద్యాల కొండారెడ్డి అధికారికంగా ప్రభుత్వ కార్యక్రమాలలో ఎమ్మెల్యేలా పాల్గొనడం, ప్రారంభోత్సవాలు చేయడాన్ని తాను ప్రశ్నిస్తే ఆయన తిరిగి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన తండ్రి అనారోగ్య రీత్యా తనను ప్రజలకు అందు బాటులో వుండమని తెలిపారని, తాను ప్రజా సేవలో వుంటానని తెలిపారని, సోమవారం కూడా మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి, అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారని, ఎమ్మెల్యే లేని సమయంలో అధికారులు ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లడం రాజ్యాంగ విరుద్ధమని, రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరించే ప్రతి అధికారిపై రాబోయే వైసిపి పాలనలో చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రతి కార్యక్రమంలో పాల్గొంటానని చేతనైతే ఆపుకో నన్న నంద్యాల కొండారెడ్డి వ్యాఖ్యలకు ఆయన ఘాటుగా స్పందించారు. అంబేద్కర్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇలాగే వ్యవహరిస్తే ప్రజలే టిడిపి వారిని ఆపే సమయం దగ్గర పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ యాదవ్, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, రాగుల శాంతి, మన్నె సత్యం, గరిశపాటి లక్ష్మీదేవి, పాతకోట మునివంశీధర్ రెడ్డి, బలిమిడి వెంకట లక్ష్మీ, మండల వైసీపీ బిసి సెల్ ఉపాధ్యక్షులు జంగయ్య, వైసీపీ నాయకులు రాయపురెడ్డి, పస్నీటి కాశయ్య, ఎస్టీ సెల్ నాయకులు వనం చిన్న గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## చప్పరపు సుబ్బారావు మృతి బాధాకరం

బద్వేలు అర్బన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :



అశోక్ నగర్ లో నివాసముండే చప్పరపు సుబ్బారావు (48) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు,విషయం తెలుసుకున్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, సెక్రటరీ ఉరిమి శ్రీనివాసులు, ట్రెజరర్ భూపాలం నాగరాజారావు, ఉపాధ్యక్షులు చాటకొండు సత్యనారాయణ ప్రసాద్, జూటూరు నాగరాజ, యాదల్ల కృష్ణమూర్తి, సగల రాధాకృష్ణమూర్తి, దర్శి సుబ్బరాజా, దేవతి వెంకట సుబ్బారావు, గుబ్బ వెంకటేశ్వర్లు, జూటూరు లక్ష్మీనారాయణ, కొప్పరపు శ్రీనివాసులు, కనిశెట్టి రాధాకృష్ణ, గుడిగుంట్ల చందు, తులసి వెంకటసుబ్బయ్య, మడియాల జగదీష్, వెంకటరమణయ్య తోపాటు పలువురు కమిటీ సభ్యులు మృతుడు చప్పరపు సుబ్బారావు భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఆశా వర్కర్స్‌కు కనీస వేతనం ఇవ్వాలి

మైదుకూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:



ఆశ వర్కర్స్ యూనియన్ ఏఐటిసి అనుబంధం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి ఆశ వర్కర్స్ సమస్యలపై ఎమ్మార్వో ఆఫీస్‌లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆశా వర్కర్ సీనియర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సువాసిని మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి పి.వి రమణమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీని వెంటనే అమలు చేయాలని బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఆశా వర్కర్లకు 26 కనీస వేతనం ఇవ్వాలని 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని అలాగే ఆశా కార్మికులను మెడికల్ ఎంప్లాయిస్ గా గుర్తించాలని మెటర్నిటీ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో స్థానిక మండలాల్లో ఎమ్మార్వో కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేయడం జరిగిందని అలాగే అన్ని జిల్లా కేంద్రాల వద్ద జిల్లా కార్యాలయాల వద్ద కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సమావేశాల్లో ఆశా వర్కర్స్ సమస్యలను పరిష్కారం చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు సావిత్రి, మున్ని, విజయ, మున్వర్, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట టిడిపి అధ్యక్షుడును కలిసిన ఎమ్మెల్యే వరద

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మంగళవారం రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషిచేసిన కార్యకర్తలకు పాలన మరియు పార్టీ పదవులలో సముచిత స్థానం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే వరదరాజునుడితోపాటు పల్లా శ్రీనివాస్ ను కలిసిన వారిలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టిడిపి నాయకులు కామిశెట్టి సుబ్రమణ్యం (బాబు) శంకర్ నారాయణ తదితరులు ఉన్నారు.

## లైన్ సోయింగ్ విధానంలో పంట నాటుకోవాలి

మైదుకూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:



మండలంలోని అన్నలూరు మరియు సోమయాజులపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఎ.డి.ఎ, యం. కృష్ణమూర్తి, మాట్లాడుతూ రైతులు లైన్ సోయింగ్ విధానంలో వరి పంట నాటుకుంటే గాలి వెలుతురూ బాగా తగులుతుందని చీడపీడల ఉధృతి తగ్గుతుందని తెలియజేశారు. రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు మోతాదులో వాడాలని సూచించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు విత్తనాలు, ఎరువులు,పురుగు మందులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా నగదు బిల్లు ,రసీదు తీసుకొని భద్రపరచుకోవాలి అన్నారు. రైతులు సాగు చేసిన ప్రతి పంటను వరి , పసుపు, అరటి, ఉల్లి, మినుము మొదలగు అన్ని పంటలు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలి అన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి కృష్ణారెడ్డి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు హారిక , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచండి

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



దసరా సందర్భంగా అంగరంగ వైభవంగా జరుగుతున్న దేవీ నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని పట్టణంలోని దేవాలయాల ప్రాంతాలలో పారిశుద్యాన్ని మెరుగుపరిచి భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాష కోరారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన మున్సిపల్ కమిషనర్‌ను కలసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మైసూర్ తర్వాత అంత ప్రాముఖ్యత కలిగిన ప్రొద్దుటూరు పట్టణంలో భక్తుల కోసం కలగకుండా మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు నందు అలాగే ఆలయాలు ఉన్న ప్రాంతాలలో ప్రతిరోజు రెండు పూటలా రోడ్లు కాలువలు శుభ్రపరచి పారిశుద్ధ్యన్ని మెరుగుపరచాలని ఆయన కోరారు అకాల వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## స్థలం వివాదంతో ఘర్షణ ఒకరికి గాయాలు

ముద్దనూరు. సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:



మండలంలోని కొసినేపల్లెలో స్థలం వివాదంలో ఇరువురు కుటుంబాలు ఘర్షణ పడ్డారు స్థానికులు వివరాల మేరకు గత కొంతకాలంగా స్థలం వివాదం ఉందని మంగళవారం ఇరు కుటుంబాల మధ్య మాట పెరిగి రాయితో దాడి చేయగా ప్రతాప్‌రెడ్డికి తలకు రక్త గాయం కాగా కుటుంబ సభ్యులు 108 కు సమాచారం ఇవ్వగా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని ఘర్షల కారణాన్ని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పశువులకు గాలికుంటు వ్యాధికి టీకాలు

రామసముద్రం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



రామసముద్రం మండలం, చెంబకూరు గ్రామ పంచాయతీ, దిన్నిమీద హరిజనవాడ గ్రామంలో మంగళవారం మండల పశు వైద్యాదికారిని దివ్య ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా పశువుల వైద్యాధికారులు మాట్లాడుతూ పశువులను ప్రతీరోజు శుభ్రం చేయాలని,పశువులకు గాలి కుంటు వ్యాధి ఒకదాని నుండి మరొకదానికి వ్యాప్తి చెందుతుందని కావున పశువులకు తక్షణమే గాలకుంటి వ్యాధి టీకాలు వేయించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మట్లిరెడ్డివారిపల్లి రోడ్డుకు మోక్షం

రాజంపేట, సెప్టెంబర్23 ప్రభాతవార్త



గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

వీరబల్లి మండలం మట్లి గ్రామపంచాయతీ మట్లి శ్రీ కోదండ రామాలయం గుడి నుండి రెడ్డివారి పల్లి మార్గమధ్యంలో మాండవ్య నది ఉధృతంగా ప్రవహించడంతో రోడ్డు తెగిపోవడంతో స్థానికులు రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుకు తెలియజేసారు. ఆయన స్పందించి అధికారులకు సమస్యను వివరించారు. వెంటనే పనులను ప్రారంభించి మంగళవారం మధ్యాహ్నం కి పని పూర్తి చేసారు. రెండు గ్రామాల వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా పని పూర్తి చేయడంతో ప్రజలు కూటమి ప్రభుత్వానికి రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి చమర్తికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సంక్షేమానికి స్మార్ట్ రేషన్‌కార్డులు

గాలివీడు, సెప్టెంబర్ 23(ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం సులభతరంగా సాంకేతిక పరిజ్ఞానంతో సంక్షేమ పథకాలు అమలు చేయడానికి స్మార్ట్ రేషన్‌కార్డులను ప్రజలకు అందిస్తోందని సర్పంచ్ పార్థసారథిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పూలికుంట గ్రామంలోని 3, 4, 5 ప్రభుత్వ చౌకదుకాణాల పరిధిలో కార్డుదారులకు స్మార్ట్ రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఆయన సోదరులు లక్ష్మీప్రసాద్‌రెడ్డిల ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల అమలుపై ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, యువగళం సాయిప్రసాద్‌రెడ్డి, ఎఫ్‌పీ షాప్ డీలర్లు రెడ్డప్పరెడ్డి, టోపీవలిసాబ్, గోపాలయ్య, ఎఫ్‌ఏ మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డును ప్రతి ఒక్కరూ పొందాలి

లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డు ప్రతి కార్డు పొందాలని టిడిపి నాయకులు మంగళవారం లక్కిరెడ్డిపల్లి టౌన్ లో లబ్ధిదారులకు పంపిణీ చేశారు సందర్భంగా ముక్తియార్ అమీర్ భాష విజయభాస్కర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సౌజన్యంతో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు నూతన టెక్నాలజీతో క్యూఆర్ కోడ్ తో కూడిన రేషన్ కార్డులను ప్రభుత్వం లబ్ధిదారులకు పంపిణీ చేసిన అన్నారు ప్రతి ఒక్కరూ వీటిని సద్దినం చేసుకోమన్నారు ఈ కార్యక్రమంలో వెంకటకృష్ణ మహమ్మద్ రఫీక్ చోటా మల్లికార్జున చంద్రశేఖర్ గంగాధర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

చాపాడు. సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :

మండలంలోని అయ్యవారిపల్లె గ్రామం నందు మంగళవారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టాసుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు టిడిపి కడప పార్లమెంటరీ అధికారప్రతినిధి మునిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణిచేశారు. తల్లితండ్రులు లేనిఅనాథ పిల్లలకు, ఆసరా లేని వృద్దులకు పంపిణీ చేసినట్లుఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో వీఆర్వో, మంజుల,పంచాయతీ సెక్రటరీ వేణుగోపాల్, సర్పంచ్ రహంతుళ్ళ, ఉపసర్పంచ్ నాగన్న పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభులే అవకాశాలు ఉన్నాయని వీటిపైన ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారి రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం దేవలంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కస్తూరిరాజుగారి పరిధిలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు స్వస్థ నారి సశాక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరంలో మధుమేహ పరీక్షలు రక్తపోటు పరీక్షలు టి.బి శాంపిల్ పరీక్షలు నిర్వహించారు. సందర్భంగా వర్షాకాలంలో దోమల వల్ల డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రభులే అవకాశాలు ఉన్నాయని జ్వరాలు ప్రబలకుండా ఎప్పటికప్పుడు పల్లెల్లో పర్యటించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలన్నారు. డాక్టర్లు ఎప్పటికప్పుడు 104 ద్వారా గ్రామాలలో పర్యటించి పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సభ్యులు ఆఫీసర్ జయరామయ్య డాక్టర్ జియా ఉల్లా ఎం పి హెచ్ ఈ ఓ దేవదానం హెల్త్ సూపర్వైజర్లు మహమ్మద్ భాష మనీ సరళ దేవి, రాజేంద్ర ప్రసాద్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

పీలేరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న సర్పంచ్ హబీబ్బా బాష

ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా పట్టణ ప్రజలకు ఎలాంటి అంటు వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పీలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాష తెలిపారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆయన పట్టణ పారిశుద్ధ్య పరిస్థితులపై శానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్, సిబ్బందితో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల ఫలితంగా గుంటల్లో నీరు నిల్వ ఉండి, దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని, తద్వారా పట్టణ ప్రజలకు జ్వరం, ఇతర అంటు వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. అందుకోసం పట్టణంలోని చెత్తాచెదారాలను తొలగించడంతోపాటు నీటి గుంటలో నీటి నిల్వలు లేకుండా, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. అలాగే ఎక్కడా మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రజలకు క్రమం తప్పక తాగునీరు సరఫరా చేయాలని, వారు అసౌకర్యానికి గురి కాకుండా తీసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్, మేస్త్రీలు రాము, భాస్కర్, సుహేల్, నీటి సరఫరా సిబ్బంది డి. వెంకట్రామయ్య, మస్తాన్, మన్సూర్ అలీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపస్ సెలెక్షన్స్ లో 13 మందికి ఉద్యోగాలు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :



స్థానిక కొర్రపాడు రోడ్డులోని వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం బెంగళూరుకు చెందిన ట్యాప్ అకాడమీ క్యాంపస్ టు కార్పొరేట్ ఇంటర్న్షిప్ డ్రైవ్ పేరుతో క్యాంపస్ సెలెక్షన్స్ నిర్వహించారు. అకాడమీ ప్రతినిధి అంకిత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నియామకాల్లో నాల్గవ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్వ్యూస్ నిర్వహించి 13 మందిని ఎంపిక చేయగా ఇందులో 5మంది విద్యార్థినులు, 8మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బి. జయరామి రెడ్డి వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ చదువు యొక్క మొదటి ప్రాధాన్యత మంచి ఉద్యోగం సంపాదించి, తల్లితండ్రుల ఆనందానికి, మరియు సమాజ సేవకు దోహోదపడలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ఆచార్య జి. జయచంద్ర రెడ్డి ప్రసంగించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం మొత్తం ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి యన్. హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. అకాడమిక్ కన్సల్టెంట్ ఆర్.నాయుడు సహకారం అందించారు. ఈ సందర్భంగా టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది ఆనందం వెలబ్బుచారు.

## బ్రిడ్జి కొరకు ప్రతిపాదనలు

సిద్ధవటం సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



మాచుపల్లి ఖాదర్ బంగ్లా పెన్నా నదిపై వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వానికి రూ.54 కోట్లతో ప్రతిపాదనలు పంపుతున్నట్లు ఆర్ అండ్ బి ఏ ఈ రామాంజనేయులు తెలిపారు. సిద్ధవటం మండలంలోని మాచుపల్లి పెన్నానది వద్ద మంగళవారం ఆర్అండ్‌బి ఏఈ రామాంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సెప్టెంబర్ 1న రాజంపేట పర్యటన వచ్చిన సందర్భంగా బ్రిడ్జి నిర్మాణ కొరకై మాచుపల్లి గ్రామ చెందిన మల్లు వెంకట సుబ్బారెడ్డి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడంతో ఉన్నత అధికారులు ఆదేశాలతో ఆ ప్రాంతాన్ని పరిశీలించి ప్రతిపాదన పంపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మల్లు చిన్న పిచ్చిరెడ్డి, అన్నా రెడ్డి ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ద్రోహపు చర్యలను నిలువరించండి

సుండుపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం మొదలెట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను, ప్రభుత్వ ఆసుపత్రిలను ప్రైవేటుపరం(పిపిపి) కాకుండా ప్రజలు, ప్రజా సంఘాలు,విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు అఖిలపక్ష కమిటీలు ఏర్పాటు చేసుకోని సంఘటితంగా పోరాడి పరిరక్షించాల్సిన భాధ్యతను ప్రతిపక్ష పార్టీ నాయకుడు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకోవాలని సుండుపల్లె నివాసి రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి మంగళవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజావ్యతిరేక జివో నెం590 రద్దు చేసే వరకు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా,పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి,ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి , మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలు ఆయా నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులుగా నిరాహార దీక్షలు చేపట్టి ప్రజలకు నాయకత్వం వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నారా చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతి నిర్మాణానికి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసేందుకు సిద్దమైన ప్రభుత్వానికి ప్రజా ఆరోగ్యానికి 6 వేల కోట్ల రూపాయలు కేటాయించడం పెద్ద భారమాయని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలోని వైద్య విద్య,వైద్య సేవలను వ్యాపారంగా మార్చేసి శాశ్వతంగా పేద, మధ్యతరగతి ప్రజలకు దూరం చేయనియద్దని ఆయన డిమాండ్ చేశారు. సంఘటితంగా పోరాడుదాం, ప్రభుత్వ ప్రజారోగ్య వ్యవస్థను పరిరక్షించుకుందామని మునుముందుకు సాగుదామని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నేడు విద్యుత్తులో అంతరాయం

లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

నేడు బుధవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం జరుగుతుందని ఏపీ ఎస్పీడీసీఎల్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. 132 కె.వి.ఎస్ నందు బ్రేకర్ రిపేరు చేస్తున్న కారణంగా మండలం ముందు సప్లై నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు సనఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

## గాయత్రి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారు




**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధి మైదుకూరు రోడ్డు లో వెలసిన శ్రీ ఈశ్వరీ దేవి ఆశ్రమం నందు దేవి శరన్న రాత్ర మహోత్సవాలను అంగరంగ వైభవం గా నిర్వహించడం జరిగింది. మంగళవారం శ్రీ ఈశ్వరి దేవి ఆశ్రమ పీఠాధిపతులు సుబ్బరాయుడు స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించా రు, ముఖ్యంగా గణపతి పూజ, పంచామృత అబి షేకం, కుంకుమార్చన, నవగ్రహ శాంతి హోమం తో పాటు గాయత్రీ దేవికి ఇష్టమైన పలు హోమ పూజ కైంకర్యాలను నిర్వహించారు, దసరా ఉత్స వాలలో భాగంగా తెల్లవారుజాము నుండి పట్టణ ప రిసర ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూ రం సమర్పించుకున్నారు, ఆలయానికి వచ్చిన భక్తు లకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఆలయ క మిటీ సభ్యులు వెంకట రాజేష్, గోవిందిన్నె చిన్న బ్రహ్మయ్య ఆచారి, సి.వి నాగేశ్వరరావు తో పాటు పలువురు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు, మంగళవారం ప్రత్యేక ఉభయ దాతలుగా కొండపల్లి వెంకట సుభాష్ కుమార్ సతీమణి సుగుణ, దొం తంశెట్టి జయ కుమార్ సతీమణి శిరీష లకు అమ్మ వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్ర సాదాలను అందజేశారు, అనంతరం ఉత్సవాలలో పాల్గొన్న పలువురికి ప్రత్యేక ప్రసాదాలను అందజే శారు.

## వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో అనాధలకు దుప్పట్లు వితరణ

### దాతల సహకారం మరువలేనిది మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వీ సుబ్బారావు




**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు దసరా ఉత్సవాల సందర్భంగా చలికాలంలో ఇబ్బం ది పడుతున్న పేద ప్రజలకు వాసవి క్లబ్ ఐసి ఆఫ సర్. కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, ముచ్చర్ల సుధాకర్ రావు, తులసి శివ నారాయణ, కుప్పం సుధాకర్, సముద్రాల భరత్ కుమార్, చింతకుంట ధనమ్మ, సహకారంతో దుప్పట్లు పంపిణీ పంపిణీ కార్యక్రమాన్ని ఆర్టిసి బస్టాండ్ ప్రాంగణంలో నిర్వ హించడం జరిగింది, ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ అధ్యక్షులు అనుముల శెట్టి సిద్దయ్య. సెక్రెటరీ బ చ్చు సందీప్. ట్రెజరర్ బైసాని సుమంత్. వనిత క్ల బ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి. సెక్రెటరీ తు లసి వసుంధర. ట్రెజరర్ ఉరిమి పద్మావతి. వాసవి క్లబ్ ఐసి ఆఫీసర్. కుప్పం వెంకట సుబ్బారావు వా సవి క్లబ్ ఐసి ఆఫీసర్. కొప్పురపు గురు ప్రసాద్ వాసవి క్లబ్ సరస్వతి ఇంచార్జ్. చాటకొండు వెంకట సుబ్బయ్య. వాసవి క్లబ్ కోఆర్డినేటర్ భార్గవ్,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ తల్లం సుధా కర్, వార్త జర్నలిస్టు.వల్లంకొండు వెంకటరమణ, వార్త సీనియర్ సర్కులేషన్ మేనేజర్ వెంకటేశ్వ రరావు ల చేతుల మీదుగా పలువురు అనాధలకు యాచకులకు దుప్పట్లు వితరణ కార్యక్రమాన్ని ని ర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా బాలాజీ యం,డి కె.వి సుబ్బారావు, వైభవ్ ప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు అనుముల శెట్టి సిద్దయ్య, వనిత క్ల బ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి లు మాటా డుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు పలువురు దాతలు సహకారంతో మంగళవారం ఆ ర్టిసి బస్టాండ్ ప్రాంతంలో ఉన్నటువంటి అనాధల కు యాచకులకు చలి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సుమారు 50 మందికి పైగా దుప్పట్లు వితరణ కా ర్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు, తాము చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలకు ఆర్యవైశ్యులు సహృదయంతో ముందుకు వచ్చి సహాయ సహకా రాలు అందించడం సంతోషకరమన్నారు, అనంత రం ముచ్చర్ల సుధాకర్ రావు సుజాత,లు మాట్లాడు తూ అనేక కారణాలతో ఆదరణ కోల్పోయి ఆర్టీసీ బ స్టాండ్ మరియు పలు దేవాలయాల వద్ద ఉన్నటువంటి అనాధలు యాచకులకు వాసవి, వనిత క్లబ్ వారి ఆ ధ్వర్యంలో దుప్పట్ల వితరణ కార్యక్రమాన్ని చేపట్ట డం అభినందనీయమన్నారు, రాబోవు రోజుల్లో కూ డా తమ వంతు సహాయ సహకారాలు అటువంటి వారికి ఎల్లవేళలా అందజేస్తామన్నారు, అనంతరం దుప్పట్ల వితరణకు సహకరించిన పలువురు దాతల కు వాసవి వనిత క్లబ్ సభ్యులు ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో జమాల్ వలి తోపాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో శ్రీ కూర్మావతారం అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు




**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** బద్వేల్ పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో వెలసిన శ్రీ కోదండరామస్వా మి దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా మంగళ వారం ఆలయ ప్రధాన అర్చకులు తంగి పవన్ కుమార్ శర్మ, లక్ష్మీనారాయణ శాస్త్రీయ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, సహస్రనామ అర్చన తో పాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు, అలాగే రాత్రి శ్రీ కూ ర్మావతారం అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు, ప్రత్యేక ఉభ య దాతలుగా కీర్తిశేషులు కొండపల్లి వెంకటసుబ్బయ్య సతీమణి కీర్తిశేషులు రాజమ్మ కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ఆలయ కమిటీ అధ్యక్షులు పేర్ల జనార్దన్ రావు, సెక్రెటరీ బచ్చు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు తులసి సు బ్రహ్మణ్యం, గౌరవ సలహాదారులు నూకల రెడ్డయ్య, జాయింట్ సెక్రెటరీలు వ ల్లం కొండు సత్యనారాయణ, విశ్వనాధుల శ్రీరాములు, ట్రెజరర్ కొండపల్లి సా యికుమార్, జాయింట్ ట్రెజరర్ తులసి శివతేజ, కొలిశెట్టి శివప్రసాదరావు, చాటకుండు వెంకట సుబ్బారావు, తోటంశెట్టి సతీష్ యలకంటి సుబ్బరాయు డు, బ్రహ్మదండ వెంకటసుబ్బయ్య, సముద్రాల లక్ష్మీనరసింహారావు, తులసి సుబ్బారావు, చిన్ని నవీన్ కుమార్, సాదు కృష్ణ, జూటూరు సురేష్ బాబు, సగల నాగరాజ తో పాటు పలువురు కమిటీ సభ్యులు ఉభయ దారులకు స్వా మివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు, దసరా సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు విషెస్ సంఖ్యల తరలి వచ్చి స్వామివారికి కాయ, కర్పూరం సమర్పించుకుని తమ భక్తిని చాటు కున్నారు, స్వామివారిని దర్శించుకున్న పలువురు భక్తులకు ప్రత్యేక ప్రసాదా లను అందజేశారు, అలాగే రాత్రి ఉబదాతలుగా పబ్బ తి చక్రపాణి సతీమణి శ్రీదేవి పువ్వాడి నాగరాజా కొప్పు పార్థసారథి, కొలిశెట్టి వెంకటసుబ్బయ్య, కీర్తిశే షులు సోమిశెట్టి రమేష్ కుటుంబ సభ్యులు తోపాటు పలువురికి ప్రత్యేక పూజ లు నిర్వహించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారం




**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో మంగలవారం దసరా ఉత్సవాలలో భాగంగా ఆల య ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఓరుగంటి సీతారా మ శర్మ, ప్రసాదు ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూ జలను వైభవంగా నిర్వహించడం జరిగిందని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం కమి టీ ఆలయ శాశ్వత ధర్మకర్త ప్రొద్దుటూరు కిషోర్ కు మార్, అధ్యక్షులు దేవతి సురేంద్ర, వైస్ ప్రెసిడెంట్ వడ్లపూడి నాగభూషణం, తిరివీధి లక్ష్మణరావు, ఓబుల శెట్టి చిన్న సుబ్బరాయుడు, జాయింట్ సెక్రె టరీ చిప్పగిరి ఆంజనేయులు, దేవతి వెంకట సుధా కర్, యువజన సంఘం గౌరవ అధ్యక్షులు పత్తి సాయి పవన్, ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరు సాయి కార్తీక్, ఇమ్మ డిశెట్టి హరి మనోజ్, సెక్రెటరీ గూడూరు తరుణ్, నవీన్ సముద్రాల, అడ్వైజర్ కొప్పరపు తరుణ్, జా యింట్ సెక్రెటరీ మిట్ట సాయికుమార్, ఛీదల్ల జగ దీష్, ట్రెజరర్ ఓరుగంటి సాహసమిత్ర, కొప్పరపు గురు అంకిత్, జాయింట్ ట్రెజరర్ సముద్రాల సు బ్బారావు, మిట్టా సతీష్ కుమార్, మరియు పలువు రు యువజన కమిటీ సభ్యులు తెలిపారు, మంగళ వారం రాత్రి శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు, ప్రత్యేక ఉభయ దాతలుగా కీర్తిశేషులు పరదేశి సతీమణి కీర్తి శేషులు చిన్నక్క కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేయడం జరిగింది,దసరా మ హోత్సవం పురస్కరించుకొని స్వామివారిని దర్శిం చుకునేందుకు విసెస సంఖ్యలో భక్తులు తరలివచ్చి కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కుల ను తీర్చుకున్నారు, ఆలయానికి వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజే శారు, ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యు లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన వాసవిమాత



**బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** దసరా ఉత్సవాలలో భాగంగా మంగళవారం బ ద్వేలు పట్టణంలోని అమ్మవారిశాలలోని అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. అమ్మవారిశాలలో ఆర్యవైశ్య వర్తక సం ఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు కనమర్లపూటి ప్రసాద్, సెక్రటరీ కొలిశెట్టి ఉరిమి శ్రీనివాసులు, ట్రెజరర్ భూపాళం నాగరాజరావు, వైస్ ప్రెసిడెంట్ మాలేపాటి వెంకటే శ్వరరావు, జాయింట్ సెక్రటరీలు సగళా గోవింద స్వామి, చిన్ని నరసింహా ప్రసాద్, దిండుకుర్తి సు బ్బరాయుడు, బెస్తమళ్ల సునీల్‌కుమార్, సగళా రా ధక్రిష్ణమూర్తి, గుబ్బావెంకటేశ్వర్లు, కొప్పరపు శ్రీనివా సలు, కొలపర్తి వెంకటసుబ్బారావు, తుమ్మలపెంట వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు జూటూరు నాగరా జ, యాదాళ్ల క్రిష్ణమూర్తి, చలపాటి రవికుమార్, చాటకొండుసత్యనారాయణ ప్రసాద్, దర్శి సుబ్బరా జులతో పాటు పలువురు కమిటి సభ్యుల ఆధ్వర్యం లో అమ్మవారికి పంచామృతాభిషేకం వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే రాత్రిశ్రీ రాజరాజేశ్వరిదేవి అలంకారంలో అమ్మవారు దర్శన మిచ్చారు. ప్రత్యేక ఉభయదాతలుగా జ్యోతి దాల్ మిల్ పార్టనర్ తోటంశెట్టి శేషగిరిరావు సతీమణి ధన లక్ష్మి, రాచపూటి శింగరయ్య, సతీమణి లక్ష్మికుమా రి, కుటుంబ సభ్యులను ప్రత్యేక బ్యాండు మేళతా ళాలతో ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వా మివారి ప్రసాదాలు అందించారు. పలువురు భక్తులు తెల్లవారుజామునుంచే భక్తి శ్రద్దలతో 108 అమ్మవారి ప్రదక్షిణలు చేసి వాసవిమాత అమ్మవారి ని దర్శిం చుకున్నారు. పలువురు భక్తులకు ఆలయ కమిటి వారు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, వనితాక్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధన లక్ష్మి, తులసి వరలక్ష్మి, బచ్చు పార్వతమ్మ, చలపాటి క్రిష్ణకుమారి, ఉరిమి పద్మావతి, గంగిశెట్టి ధనలక్ష్మి, కొండపల్లి లక్ష్మికాంతమ్మ, నవ్యశ్రీ , సుగు ణతోపాటు పలువురు కమిటి సభ్యులు పాల్గొన్నారు.








## దత్తాత్రేయ దేవస్థానము నందు...



**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త.** బద్వేల్ పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో వెలసి ఉన్న శ్రీ దత్తాత్రేయ దేవస్థానము నందు దేవి నవరాత్రుల సందర్భంగా శ్రీ అనగా దేవి అమ్మవారు భక్తులకు సోమవారం దర్శనమిచ్చారు. ఆలయ ని ర్వాహకులు ఉద్ది బోయిననరసమ్మ యానాది రెడ్డి ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల సందర్భంగా 22వ తేదీ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు నవరాత్రి ఉ త్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.. దేవి నవరాత్రుల సందర్భంగా రెండవ రోజు అనగా దేవి అమ్మవారిని ప్రత్యేక ము గా బాల త్రిపుర సుందరిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగిం చారు. ఉభయ దాతలు చంద్రశేఖర్ రెడ్డి లక్ష్మీదేవి విజయ భాస్కర్ రెడ్డి శ్రీదేవి ఉభయ దాతలచేఅమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అ నంతరం ఉభయ దాతలకు వేద పండితుల ఆశీర్వచనములతో పాటు తీర్థప్ర సాదాలు అందజేశారు. దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారినిదర్శించు కున్న భక్తులకు ఆలయ నిర్వాహ కులుప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి వేద పండితులతో ఆశీర్వచనాలు అందజేసిన అనంతరం తీర్థ ప్రసాదాలు అం దజేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పాల్గొన్నారు.

## చేతిబోరు నుండి ఊబికి వస్తున్న నీరు



**తంబళ్లపల్లె సెప్టెంబర్ 23 ప్రభాతవార్త ః** తంబళ్లపల్లె మండలం జుంజురపెంట పం చాయతీ పరిధిలోని బిసి కాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణంలోని చేతిబోరు నుండి కొ ట్టకనే నీరు ఉబికి వస్తోంది. ఈమధ్య మండ లంలో కురిసిన భారీ వర్షాలకు భూగర్భ జ లాలు పెంపొందడానికి ఈ చేతి బోరే ఓ ఉదాహరణ.

## శ్రీ రాజరాజేశ్వరి అలంకారంలో వాసవాంబ

**ఒంటిమిట్ట సెప్టెంబర్ 23( ప్రభాతవార్త)**



దసరా ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్ర మైన ఒంటిమిట్ట మెయిన్ బజార్లో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో రెండవ రోజు మంగళవారం ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి అర్చకులు విశేష పూజలు నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు మొదటగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత మూల విరాట్ కు పంచామృత అభిషేకాలు ని ర్వహించి నూతన వస్త్రాలతో పలు రకాల ఆభ రణాలతో పుష్పాలతో అలంకరించి ఉభయ దా రుల ఆధ్వర్యంలో అమ్మవారికి సహస్రనామ అష్టోత్తర కుంకుమార్చన మహా నివేదన, మంగళ హారతి, మంత్రపుష్పము అర్చకులు నిర్వహించారు. ఆల యానికి వచ్చిన భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. విశేషం గా ఆలయానికి భక్తులు తరలివచ్చి అమ్మవారి పూజా కైంకర్యాల్లో పాల్గొని తిలకించడం జరిగింది. సాయంకాలము శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత శ్రీ రాజరాజేశ్వరి అలంకారంలో ఆలయానికి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యాలు కల్పించింది. ఆలయమంతా అమ్మవారి కీర్తనలతో మార్మోగింది.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

**లక్కిరెడ్డిపల్లి;సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్య సంరక్షణ ఉం టుందని ఐసిడిఎస్ సిడి పిఒ జహారాభి పేర్కొ న్నారు మంగళవారం స్థానిక బాలసదనం నం దు ఏర్పాటుచేసిన ప్రా జెక్ట్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గర్భిణీలు పోషక ఆహారం తీసుకోవా లని సూచించారు. అనంతరం ఆహారం ప్రాముఖ్యత గురించి అంగన్వాడి పరి ధిలోని తల్లులకు క్షుణ్ణంగా వివరించాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచిం చారు. అలాగే ఆహారం తీసుకునేటప్పుడు ఆహారంలో ప్రోటీన్స్. మినరల్స్. విటమిన్స్ కలిగిన ఆహారం తీసుకోవాలని తల్లులకు వివరించాలని తెలిపారు. చిన్నపిల్లల తల్లులకు గర్భవతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ దాదిబి, అంగన్వాడి కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## మోక్షం ఎప్పుడో!



**తంబళ్లపల్లె సెప్టెంబర్ 23 ప్రభాతవార్త ః** నియోజకవర్గ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ముందు చినుకు పడితే నీటిమడుగు ఏర్ప డుతోంది. ప్రతినిత్యం వందల సంఖ్యలో రోగులు, అత్యవసర కేసులు, వాహనాల రాకపోకలు సాగు తాయి. రోగులు ఆసుపత్రి లోపలికి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రి లోనికి వెళ్లడానికి దారి లేక విధిలేని పరిస్థితిలో ప్రత్యామ్నా య రహదారి గుండా వెళ్ళక తప్పడం లేదు. ఆసు పత్రి అదనపు భవనాల నిర్మాణ కాంట్రాక్టర్ కు సం బంధిత ఆసుపత్రి వర్గాలు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. మూడేళ్లకు పైగా ఏ ర్పడిన ఈ నీటిమడుగు సమస్యను ఇప్పటికైనా జి ల్లా స్థాయి వైద్యాధికారులు వెంటనే స్పందించి ఆసు పత్రి ఎదుట ఏర్పడుతున్న నీటిమడుగు దారి మ ళ్లించే ప్రయత్నం చేయాలని స్థానిక రోగులతో పా టు ప్రజలు కోరుతున్నారు.

## అనుమతి తప్పనిసరి

**రామసముద్రం సెప్టెంబర్ 23ప్రభాతవార్త**

మండల పోలీస్ స్టేషన్ కార్యాలయంలో మంగళ వారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల పరిధిలో జరిగే దసరా నవరాత్రులు పం డుగను చట్ట బద్ధంగా నిర్వహించుకోవాలి. నిర్వాహ కులు కోరినప్పుడు పోలీస్ శాఖ బందోబస్తు అంది స్తుందన్నారు. దుర్గామాత విగ్రహాల ఏర్పాటుకు పో లీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎ స్సై. డి. రమేష్ బాబు తెలిపారు. మండపాల ని ర్వాహకులు ప్రభుత్వం సూచించిన నియమ నిబం ధనలు తప్పనిసరిగా పాటించాలని విద్యుత్ శాఖ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని. అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివాదాస్పద స్థలాలలో ఎట్టి పరిస్థితుల్లోనూ దు ర్గామాత విగ్రహాలు ప్రతిష్టించకూడదని ట్రాఫిక్ అం తరాయం లేకుండా చూడాలని మండపం దగ్గర రా త్రి సమయాల్లో కొందరు కచ్చితంగా ఉండాలన్నా రు. లౌడ్ స్పీకర్లు ప్రతిరోజు రాత్రి 10:00 నుం డి ఉదయం 6 గంటల వరకు ఎట్టి పరిస్థితులను వినియోగించరాదని అసభ్యకరమైన అశ్లీల నృత్యా లు ప్రదర్శించరాదని ఊరేగింపు సమయంలో ట్రా ఫిక్ అంతరాయం లేకుండా చూడాలని ఆయన సూ చించారు. సమావేశంలో ఎస్సై రమేష్ బాబు, పో లీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నమాచార్యలో స్మార్ట్ ఇండియా హాకథాన్ 2025

### ఐడియాస్ సెలక్షన్ ప్రోగ్రామ్



**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)** అన్నమాచార్య యూనివర్శిటీలో స్మార్ట్ ఇండియా హాకథాన్2025 కోసం "ఐ డియాస్ సెలక్షన్ ప్రోగ్రామ్" ఈ నెల 20 వ తేదీ నుండి మూడు రోజుల పాటు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మొత్తం 100 వినూత్న ఐడియాలు వి ద్యార్థులచే ప్రదర్శించబడ్డాయి. వాటిలో అత్యుత్తమమైన ఆలోచనలను ఎంపిక చేసి జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హాకథాన్‌కు సమర్పించారు. ఈ కార్యక్ర మం అన్నమాచార్య యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఈ. సాయిబాబా రెడ్డి పర్యవేక్షణలో జరిగింది. స్మార్ట్ ఇండియా హాకథాన్2025 దేశవ్యాప్తంగా వి ద్యార్థుల ప్రతిభను వెలికి తేవడానికి, సృజనాత్మక పరిష్కారాలను ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల సమస్యలకు అందించడానికి ఒక వేదికగా నిలుస్తుంది. అంతేకా క, ఎంపికైన ఐడియాలకు భవిష్యత్తులో ప్రభుత్వ, పరిశ్రమల నుండి మెంటార్ షిప్ మరియు మద్దతు లభించే అవకాశముంది. కార్యక్రమంలో ప్రధానంగా మా ట్లాడిన వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఈ. సాయిబాబా రెడ్డి దేశవ్యాప్తంగా ప్రభుత్వ, పబ్లిక్ సెక్టార్‌లలో 95 సమస్యలకు పరిష్కారాలు అవసరమై ఉన్నాయని తెలి పారు. అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఎం. వి. నారాయణ విద్యార్థులు సమర్పించిన ఆలోచనలను పరి శీలించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా డాక్టర్ టి. హరి కృష్ణ, అసోసి యేట్ ప్రొఫెసర్, అన్నమాచార్య యూనివర్శిటీ వ్యవహరించారు. డీన్స్, హెడ్స్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్స్, అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## బెంగళూరు రూరల్ రెడ్డి సంఘం అధ్యక్షులుగా మల్లికార్జున రెడ్డి

**మదనపల్లి సెప్టెంబర్ 23 ప్రభాత వార్త**



తంబళ్లపల్లె మండలం, గోపిదిన్నె గ్రామ పంచా యతీ చెరువుముందరపల్లెకు చెందిన నల్లగుండ్ల మల్లికార్జున రెడ్డి బెంగళూరు రూరల్ జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టం గారి మాధవ రెడ్డి సోమవారం నియామక ఉత్తర్వు లను ఇచ్చారు. మల్లికార్జున రెడ్డి బ్రతుకుదెరువు కోసం బెంగళూరుకు వెళ్లారు. బెంగళూరులో తన జీవిత ప్రయాణంలో భాగంగా పలు కష్టాలు పడ్డా రు. అనేకమంది వద్ద పనిచేశారు. భగవంతుడు మల్లికార్జున రెడ్డిని ఆదుకునే వి ధంగా సహకరించారు. కష్టాన్ని నమ్ముకున్న ఆయన ఆర్థికంగా ఎదిగారు. తను ఆర్థికంగా ఎదిగిన తర్వాత ఎలాంటి స్వార్థం చూసుకోకుండా రెడ్డి కమ్యూనిటీ కోసం సహాయ, సహకారాలు అందించారు. ఎక్కడెక్కడ నుండో బెంగళూరుకు వలస వచ్చే రెడ్డి కులస్తులకు ఎదురయ్యే సమస్యలు, కష్టాలను పరిష్కరించారు. రెడ్డి కమ్యూనిటీని బెంగళూరులో బలపరిచే విధంగా కృషి చేశారు. బెంగ ళూరులో పలు సమాజ సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందారు. ఈయన సేవలను గుర్తించి రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టంగారి మాధవరెడ్డి బెంగళూరు రూరల్ అధ్యక్షులుగా మల్లికార్జున రెడ్డిని నియమించారు. ఇతని నియామకంపై పలువురు హర్షం తెలిపారు.

**చెరువుముందరపల్లి అభివృద్ధికి కృషి.**

తనకు జన్మనిచ్చిన చెరువుముందరపల్లి గ్రామ అభివృద్ధి కోసం మల్లికార్జున రెడ్డి ఎనలేని కృషి చేశారు. గత ప్రభుత్వంలో గ్రామానికి తారు రోడ్డు, ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందేలా చర్యలు తీసుకున్నారు. గ్రామంలో ఆలయ అభివృద్ధికి పనిచేశారు. గ్రామంలో పేదల సంక్షేమానికి ముం దుకు వచ్చారు.

**పెద్దిరెడ్డి కుటుంబానికి ప్రధాన అనుచరుడిగా గుర్తింపు..**

తంబళ్లపల్లి నియోజకవర్గానికి చెందిన మల్లికార్జున రెడ్డి వైయస్సార్సీపీలో కీలక వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్ రెడ్డికి ప్రధాన అనుచరుడిగా గుర్తింపు పొందారు. నియోజకవర్గంలో వైసీ పీని బలోపేతం చేయడంలో ఈయన కీలకంగా పనిచేశారు. 2019, 2024 ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసిన పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యేగా పోటీ చేసిన పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి గెలుపు కోసం శ్రమించడమేకాకుండా నియోజకవర్గం లో పెద్దిరెడ్డి కుటుంబీకుల కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారు.





కడప జిల్లా

బద్వేలు రూరల్, పోరుమామిళ్ల, కొండాపురం, లింగాల, సికెదిన్నె, అట్లూరు

అన్నమయ్య జిల్లా

బి.కొత్తకోట, వీరబల్లి, పిటిఎం, కలకడ, వాయల్పాడు, రైల్వేకోడూరు, పుల్లంపేట, నందలూరు

ఇంటర్వ్యూ తేది : 27.09.2025

మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086